/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
శుక్రవారం
29-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 266
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

భాద్రపద మాసం, శుక్రవారం, తిథి : పౌర్ణమి మ.03.27 వరకు, నక్షత్రం: పూర్వాభాద్ర, సా:11.48 వరకు, వర్జ్యం: ఉ.10.13-11.40 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.32-09.20 వరకు, రాహుకాలం: మ.10.13-11.40 వరకు




## హరిత విప్లవ పితామహుడు..
# కన్నుమూత

స్వామినాథన్ వ్యవసాయంలో చేసిన అద్భుతం ఇదీ..
కోట్ల మంది ప్రాణాలు కాపాడారు..!

ఆకలి తీర్చిన మహనీయుడా..
ఈ దేశం మిమ్మల్ని ఎప్పటికీ మరిచిపోదు!

ఎంఎస్ స్వామినాథన్ మృతి పట్ల
యావత్ దేశం తీవ్ర విచారం

అనారోగ్యంతో చెన్నైలోని స్వగృహంలో తుదిశ్వాస

తరమణిలోని ఫౌండేషన్లో పార్థివదేహం

నేడు అంత్యక్రియలు నిర్వహిస్తామన్న సన్నిహితులు

సంతాపం ప్రకటించిన
రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ

### హరిత భగీరథుడు స్వామినాథన్..
## దేశంపై పచ్చని ముద్ర..

అలనాడు భగీరథను ఆకాశ గంగను భూమికి తీసుకొచ్చి పితరులకు మోక్షం కలిగించించాడని చెబుతారు. ఎం.ఎస్. స్వామినాథన్ కూడా భగీరథుడే. హరితగంగతో భారతీయ పంటపొలాల ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేన స్వామినాథన్ దేశ ప్రజలకు కరువు కాటకాల నుంచి విముక్తి కల్పించాడు. పల్లె పాడిపంటలను ప్రగతి బాట పట్టించి భారత హరిత విప్లవ పితామహుడిగా చరిత్రకెక్కరు. 98 ఏళ్ల స్వామినాథ్ దేశానికి అందించిన సేవలు అపురూపం, ఆదర్శం. ఆయన కేవలం శాస్త్రవేత్త మాత్రమే కాదు, మానవీయ కోణం ఉన్న మార్గదర్శి, పరిపాలన దక్షుడు కూడా..

పూర్తి వివరాలు.. 7లో



# యువగళం పాదయాత్ర వాయిదా

పాదయాత్ర పునఃప్రారంభ తేదీ వాయిదా వేసుకోవాలని లోకేశ్‌ను కోరిన టీడీపీ నేతలు

పార్టీ నేతల విజ్ఞప్తి మేరకు వాయిదా... త్వరలోనే తేదీ ఖరారు

టీడీపీ నాయకుల అభిప్రాయాలతో ఏకీభవించిన లోకేశ్

అక్టోబర్ 3న సుప్రీంలో స్కిల్ కేసు వాదనల దృష్ట్యా వాయిదా వేసుకోవాలని కోరిన నేతలు

చంద్రబాబు కేసులతో ఢిల్లీలోనే లోకేశ్ మకాం

న్యాయవాదులతో సంప్రదింపులతో బిజీ

**అమరావతి, సెప్టెంబర్ 28 (మనం న్యూస్):**

నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర కొనసాగింపు వాయిదా పడింది. స్కిల్ డెవలప్ మెంట్ కేసు వల్ల పాదయాత్ర తేదీని మార్చినట్లుగా టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అక్టోబర్ 3న సుప్రీంకోర్టులో స్కిల్ డెవలప్ మెంట్ కేసు విచారణ ఉన్నందున యువగళం పాదయాత్ర కొనసాగింపునకు ఆటంకం ఏర్పడింది. ఈ మేరకు యువగళం పాదయాత్ర వాయిదా వేస్తున్నట్లు టీడీపీ అధికారిక ప్రకటన చేసింది. త్వరలోనే నాయకులతో చర్చించి యువగళం పునఃప్రారంభ తేదీని ప్రకటించాలని అనుకుంటున్నారు. ముందుగా అనుకు న్న ప్రకారం.. యువగళం పాదయాత్ర శుక్రవారం రాత్రి 8 గంటల నుంచి తిరిగి ప్రారంభం



కావాల్సి ఉంది. చంద్రబాబు అరెస్టు, తర్వాత జరిగిన పరిణామాల వల్ల సెప్టెంబరు 9న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గంలో యువగళం పాదయాత్రని నిలిపివేశారు. దాదాపు 20 రోజుల తర్వాత సెప్టెంబరు 29న రాత్రి 8.15 గంటలకు పాదయాత్ర మళ్లీ ప్రారంభించాలని నిర్ణయించారు. కానీ, అక్టోబర్ 3న స్కిల్ డెవలప్‌మెంట్ కేసు పిటిషన్ సుప్రీంకోర్టులో వాదనలు ఉన్నందున యువగళం పాదయాత్ర ..మిగతా 2లో



## రంపం పట్టిన రాహుల్..

వడ్రంగి పనివారితో చిట్‌చాట్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28 : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరో కొత్త అవతారం ఎత్తారు. మొన్నటికి మొన్న ట్రాక్టర్ దుక్కి దున్ని వరినాట్లు వేసిన రాహుల్.. ఇటీవల రైల్వే స్టేషన్లో హమాలీలతో ముచ్చటించడంతో పాటు కూలీ అవతారమూ ఎత్తారు. తాజాగా ఢిల్లీలోని అతిపెద్ద ఫర్నీచర్ మార్కెట్ కృతి నగర్‌లో పర్యటించారు. అక్కడి వడ్రంగి పనివారిని ..మిగతా 2లో



## జగన్‌తో అదానీ భేటీ

సీఎం జగన్‌తో ముగిసిన గౌతమ్ అదానీ భేటీ

సీఎం నివాసంలో రెండున్నర గంటలపాటు కొనసాగిన ఇరువురి ప్రత్యేక భేటీ

పలు కీలక అంశాలపై చర్చించిన సీఎం జగన్, అదానీ

2

# నేడు వైఎస్సార్ వాహన మిత్ర 5వ విడత నిధుల విడుదల

వర్చువల్‌గా లబ్దిదారుల ఖాతాలో జమ చేయనున్న సిఎం

2,75,931 మంది లబ్దిదారులకు ప్రయోజనం

రూ.275.93 కోట్ల ఆర్థిక సహాయం జమ

**అమరావతి, సెప్టెంబర్ 28 (మనం న్యూస్):**

నేడు 'వైఎస్సార్ వాహన మిత్ర' నిధులను సీఎం జగన్ విడుదల చేయనున్నారు. వరుసగా ఐదో ఏడాది వైఎస్సార్ వాహన మిత్ర నిధులను విజయవాడలోని విద్యాధరపురంలో వర్చువల్‌గా లబ్దిదారుల ఖాతాలో జమ చేయనున్నారు ముఖ్యమంత్రి. ఈ పథకం కింద ఆటో, క్యాబ్‌లు నడుపుతూ జీవనం సాగించే వారికి వైఎస్సార్ వాహన మిత్ర ప్రథకం ద్వారా ప్రభుత్వం ఏటా రూ.10 వేలు ఆర్థిక సాయం ..మిగతా 2లో





## ఉజ్జయిని బాలిక అత్యాచారం

ఆపదలో ఆదుకోమంటే.. చేతిలో రూ.50, 100 పెట్టిన జనం

ఇళ్ల దగ్గరకు వెళితే అయ్యో పాపం.. అని కనికరించిన వాళ్లే లేరు

ఈ కేసులో ఆటో డ్రైవరైన ప్రధాన నిందితుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు

అయితే కస్టడీలో ఉన్న అతను తప్పించుకునేందుకు పయత్నించాడు

2



2

## అసెంబ్లీ అభ్యర్థుల ఎంపికలో బీజేపీ

అభ్యర్థుల ఎంపికలో సిఇసిదే తుది నిర్ణయం

### మంచిమాట

నీవు బ్రతికుండేది కేవలం ఈ రోజు మాత్రమే అన్నట్లు .. నీ కర్తవ్యాన్ని నిర్వహించు ఫలితాన్ని మాత్రం భగవంతునికి వదిలివేయి అప్పుడు ప్రపంచంలోని ఏ బాధా మీ దరి చేరదు !!

శుభోదయం

## పార్టీ ప్రతిష్ట, సమగ్రతకు భంగం కలిగించొద్దు

వారు ఎవరైనా సరే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటాం

పార్టీ హైకమాండ్ తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి ఉండాలి

పార్టీ నిర్ణయాలను వ్యతిరేకించమని ప్రతిజ్ఞ చేయాలి

ప్రతి ఒక్కరూ పార్టీ కంటే ఎక్కువ కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి

జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు



**అమరావతి, సెప్టెంబర్ 28 (మనం న్యూస్):** అమరావతిలో పార్టీ కార్యకర్తలతో జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలోని ప్రతీ ఒక్కరూ పార్టీ హైకమాండ్ తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ పార్టీ కంటే ఎక్కువ కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పార్టీ నిర్ణయాలను వ్యతిరేకించమని ప్రతిజ్ఞ చేయాలని కోరారు. సోషల్ మీడియాలో కానీ బహిరంగంగా కానీ తోటి సభ్యులతో వ్యక్తిగత గొడవలకు దిగటం, అవమానకరంగా వ్యవహరించొద్దని ఆయన సూచించారు. పార్టీ ప్రతిష్టకు, సమగ్రతకు భంగం కలిగేలా ప్రవర్తించిన వారు ఎవరైనా సరే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ విషయంలో జనసేన పార్టీ జీరో టాలరెన్స్ విధానం అవలంభిస్తుందని నాగబాబు తెలిపారు. అధినేత పవన్ కల్యాణ్ తీసుకున్న ప్రతీ నిర్ణయాన్ని బలంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్రం, దేశంలోని భావి తరాల ..మిగతా 2లో

## చంద్రబాబు అరెస్ట్‌పై వైసీపీలో వ్యతిరేకత

అయినా పట్టించుకోని సీఎం జగన్

రాజకీయంగా నష్టపోతామని వైసీపీ నేతలే అంటున్నారు

ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యలు

**నెల్లూరు, సెప్టెంబర్ 28 (మనం న్యూస్):** చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను వైసీపీలో మెజార్టీ వర్గం వ్యతిరేకిస్తోందని ఆ పార్టీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. రాజకీయంగా నష్టపోతామని వైసీపీ నేతలే అంటున్నారని... వైసీపీ సానుభూతిపరుడైన ఓ పారిశ్రామికవేత్త ప్రశాంత్ కిషోర్ కు ఫోన్ చేసి చంద్రబాబు అరెస్ట్‌పై ఆరా తీశారన్నారు. వైసీపీకి జరగాల్సిన నష్టం జరిగిపోయిందని ప్రశాంత్ కిషోర్ చెప్పారని.. లోకేష్‌ని అరెస్ట్ చేస్తే వైసీపీకి మరింత నష్టమని ప్రశాంత్ కిషోర్ అన్నారని కోటంరెడ్డి తెలిపారు. పవన్ కళ్యాణ్‌పై కేసులు పెట్టవద్దని ప్రశాంత్ కిషోర్ చెప్పారని కోటంరెడ్డి ప్రకటించారు. నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ



ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబును అరెస్ట్ చేయడం సరైన ..మిగతా 2లో



## టీడీపీతో కలిసి సమస్యలపై పోరాడాలి

జనసేన, టీడీపీ కార్యకర్తలు కలిసి పని చేసేలా సమావేశంలో నాదెండ్ల మనోహర్ జనసేన నాయకులకు దిశానిర్దేశం

సమన్వయ కమిటీ చైర్మన్‌గా నాదెండ్ల

జనసేన సమావేశంలో పవన్ కళ్యాణ్ ప్రకటన

2

## రంపం పట్టిన రాహుల్..

(మొదటిపేజీ తరువాయి)

కలిసి వారితో మాట్లాడారు. వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. పనిలో పనిగా ఫర్నీచర్ తయారీలో తాను ఓ చేయి వేశారు. ఫర్నీచర్ మార్కెట్ పర్యటనకు సంబంధించిన చిత్రాలను రాహుల్ స్వయంగా పోస్ట్ చేశారు. ఈ రోజు ఢిల్లీలోని కీర్తినగర్‌లో ఉన్న ఆసియాలోనే అతిపెద్ద ఫర్నీచర్ మార్కెట్‌కి వెళ్లి కార్పెంటర్ సోదరులను కలిశాను. వారు హార్డ్ వర్కర్లే కాకుండా కాదు.. అద్భుతమైన కళాకారులు కూడా. వారి నుంచి కొన్ని నైపుణ్యాలు తెలుసుకోవడంతో పాటు నేర్చుకోవడానికి ప్రయత్నించా అంటూ రాసుకొచ్చారు. కాంగ్రెస్‌పార్టీ ఈ చిత్రాలను పోస్ట్ చేస్తూ 'భారత్ జోడో యాత్ర' కొనసాగుతోంది అని క్యాప్షన్ ఇచ్చింది.

## అసెంబ్లీ అభ్యర్థుల ఎంపికలో బీజేపీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28 : భారతీయ జనతాపార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ (సిఇసి) శని, ఆదివారాలలో కీలక భేటీ జరుపుతుంది. అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ అభ్యర్థుల ఖరారు ప్రక్రియలో భాగంగా ఈ సమావేశాలు జరుగుతాయి. ఎన్నికల ప్రక్రియ ఆరంభానికి ముందే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ సంప్రదింపులు పూర్తి చేయాలని, తొందరగా అభ్యర్థుల జాబితాలను వెలువరించాలని పార్టీ సంకల్పించింది. తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్గఢ్, మిజోరం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివరిలో జరగాల్సి ఉంది. సిఇసిలో ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా, పలువురు కేంద్ర మంత్రులు, పార్టీ అధ్యక్షులు జెపి నడ్డా ఉన్నారు. అభ్యర్థుల ఎంపికలో సిఇసినే తుది నిర్ణాయాత్మక పాత్ర పోషిస్తుంది. దీనితో రెండు రోజుల బిజెపి సిఇసి భేటీపై సీట్ల పోటీదారులలో ఆసక్తి నెలకొంది. అధికారంలో ఉన్న మధ్యప్రదేశ్లో బిజెపి 79 మంది సభ్యులతో ఓ జాబితా వెలువరించింది. చత్తీస్గఢ్లో 21 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. మధ్యప్రదేశ్ బరిలోకి ఇప్పటికే ముగ్గురు కేంద్ర మంత్రులను దింపుతున్నారు. కాగా ఈసారి తొలిసారిగా సిఇసి రాజస్థాపై దృష్టి సారిస్తుంది. ఇక్కడ కాంగ్రెస్ అధికారంలో ఉంది. తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలో కొనసాగుతోంది. ఈ రాష్ట్రాలలో పార్టీ అభ్యర్థుల ఎంపికను విస్తృతస్థాయి చర్చలు, వడబోతల తరువాత చేపట్టాలని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు జరిగే ఏ రాష్ట్రంలోనూ బిజెపి తమ పార్టీ సిఎం అభ్యర్థి పేరును ప్రచారంలోకి తీసుకురాలేదు. ఇది తమ పార్టీ పద్ధతి కాదని పార్టీ నేతలు తెలిపారు.

## కొత్త కూటమి బాటలోనే అన్నాడిఎంకె

చెన్నై, సెప్టెంబర్ 28 : కొత్త రాజకీయ కూటమి ఏర్పాటుకు తాము ప్రయత్నాలు చేస్తున్నట్లు అన్నాడిఎంకె పార్టీ వర్గాలు తెలిపాయి. తమిళనాడులో అన్నాడిఎంకె ఇటీవలే బిజెపితో మిత్రత్వాన్ని తెంచేసుకుంది. ఎన్డిఎకు దూరం అవుతున్నట్లు తీర్మానించింది. బిజెపితో నిమిత్తం లేకుండా తమ పార్టీ కొత్త కూటమి ఏర్పాటుతో వచ్చే లోక్సభ ఎన్నికల బరిలోకి దిగుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కె అన్నామలైని పదవి నుంచి తొలిగించాలని తాము ఎప్పుడు చెప్పలేదని అన్నాడిఎంకె సీనియర్ నేత కెపి మునుసామి విలేకరులకు తెలిపారు. వేరే పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడి తొలిగింపును తమ పార్టీ ఎందుకు కోరుకుంటుందని, ఈ విధంగా తమ అన్నాడిఎంకె వంటి పెద్ద పార్టీ చేస్తుందని అనుకోవడం పిల్లచేష్ట అన్పించుకుంటుందన్నారు. ఇతర పార్టీలు ఏ విధంగా నడుచుకోవాలనేది చెప్పేంతటి అనాగరిక పార్టీ తమది కాదని వ్యాఖ్యానించారు. ఎన్నికల నాటికి అన్నాడిఎంకె తిరిగి ఎన్డిఎ గూటికి చేరుతుందనే స్టాలిన్ వ్యాఖ్యలపై స్పందిస్తూ , మరో కూటమిని ఏర్పాటు చేసే తాము తిరిగి ఆ కూటమిలో ఎందుకు చేరుతామని ప్రశ్నించారు.

## ఉజ్జయిని బాలిక అత్యాచారం

మధ్యప్రదేశ్, సెప్టెంబర్ 28 : ఉజ్జయిని బాలిక అత్యాచారం కేసు ఇప్పుడు దేశ వ్యాప్తంగా కలకలం రేపుతోంది. 12 ఏళ్ల బాలిక అత్యాచారానికి గురయ్యి.. తీవ్ర గాయాలతో.. రక్త స్రావంతో ఎనిమిది కిలోమీటర్లు.. రెండున్నర గంటలు నడిచిన ఘటన అందర్నీ కలిచి వేస్తుంది. ఈ విషయంలో జాతీయ మీడియా గ్రౌండ్ రిపోర్టులో మనసును కలిచించే అంశాలు వెలుగులోకి వచ్చాయి. అత్యాచారంతో.. తీవ్రంగా గాయపడిన బాలికను రక్షించేందుకు ఉజ్జయిని జనం ముందుకు రాకపోవటం అనేది మానవత్వానికే మాయని మచ్చగా మారింది. కనీసం ఎవరూ దుస్తులు ఇచ్చేందుకు కూడా ముందుకు రాకపోవటం.. ఆ బాలిక ఎంతో మంది ఇళ్ల తలుపులు కొడుతూ.. సాయం కోరినా.. ఎవరూ కూడా కనికరించకపోవటం అనేది సమాజంలోని మనుషుల వ్యక్తిత్వాలను వేలెత్తి చూపిస్తుంది. అలాంటి పరిస్థితుల్లో ఆ బాలికకు కావాల్సింది దుస్తులు, వైద్య సాయం.. అయితే కొంత మంది చేతిలో 50, 100 రూపాయలు పెట్టి.. వెళ్లిపో వెళ్లిపో అనటం.. మరో దారుణమైన ఘటన. ఓ ఆశ్రమంలోని పూజారి.. టవల్, దుప్పటి ఇచ్చేంత వరకు ఎవరూ ముందుకు రాలేదు. ఆ పూజారి పోలీసులకు సమాచారం ఇచ్చేవరకు ఎవరూ ఆ బాలిక దగ్గరకు కూడా రాలేదు. ఇదే విషయాన్ని ఉజ్జయిని ఎస్పీ సచిన్ శర్మ దగ్గర ప్రస్తావిస్తే.. ఆయన ఇచ్చిన సమాధానం ఇలా ఉంది. ఎవరి ఆలోచన వాళ్లది.. ఎవరి భయం వాళ్లది.. ఎవరి పరిధులు వాళ్లకు ఉన్నాయి అని వ్యాఖ్యానించారు. ఉజ్జయినిలో 12 ఏళ్ల బాలిక అర్ధ నగ్నంగా వీధుల్లో సాయం కోసం.. ఇళ్ల దగ్గరకు వెళితే అయ్యో పాపం.. అని కనికరించిన వాళ్లు లేకపోవటం ఇప్పుడు అందర్నీ ఆలోచింపజేస్తుంది.

ఇదిలా ఉంటే ఈ కేసులో ఆటో డ్రైవరైన ప్రధాన నిందితుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే కస్టడీలో ఉన్న అతను తప్పించుకునేందుకు పయత్నించాడు, దీంతో పోలీసులు అతడిని పట్టుకున్నారు. కేసు రీకన్స్ట్రక్షన్ సమయంలో నిందితుడు పారిపోవాలని చూసినట్లు పోలీసులు చెప్పారు. ఘటన స్థలంలో ఆధారాలు సేకరించేందుకు వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఘటనా స్థలంలో బాలిక ధరించిన దుస్తుల్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు భరత్ సోని తప్పించుకునేందుకు ప్రయత్నించడంతో పోలీస్ సిబ్బంది వెంటాడి పట్టుకున్నారని, ఆ సమయంలో నిందితుడు సిమెంట్ రోడ్డుపై పడిపోవడంతో గాయాలయ్యాయని పోలీస్ అధికారి అజయ్ కుమార్ తెలిపారు. ప్రధాన నిందితుడి జాడ కోసం సాంకేతిక నిఘాను ఉపయోగించామని, సీసీటీవీ ఫుటేజీని విశ్లేషించామని ఎస్పీ సచిన్ శర్మ తెలిపారు. నిందితుడు ఉజ్జయినికి చెందిన వాడని, బాలిక ఒంటరిగా నడుకుంటూ వెళ్లడాన్ని చూశాడని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం బాలిక ఎలాంతటి స్టేట్మెంట్ ఇవ్వలేదని, ఆస్పత్రిలో కోలుకుంటుందని సచిన్ శర్మ వెల్లడించారు. ఈ కేసులో నిన్న మరో ఆటో రిక్షా డ్రైవర్ని ప్రశ్నించినట్లు తెలిపారు. ఆటోలో ఉన్న రక్తపు నమూనాలను ఫోరెన్సిక్ పరీక్ష కోసం పంపినట్లు చెప్పారు. అయితే ఈ సంఘటన గురించి పోలీసులకు తెలియజేయకపోవడంతో సదరు ఆటో డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# యువగళం పాదయాత్ర వాయిదా

(మొదటిపేజీ తరువాయి)

పున:ప్రారంభ తేదీని వాయిదా వేసుకోవాలని పార్టీ ముఖ్య నేతలే లోకేశ్‌ని కోరారు. ప్రస్తుతం లోకేశ్ ఢిల్లీలో ఉండి కేసు విషయంలో న్యాయనిపుణులను సంప్రదిస్తున్నారు. పాదయాత్రలో ఉంటే న్యాయవాదులతో సంప్రదింపులు, ఇతర కార్యక్రమాల పర్యవేక్షణ ఇబ్బంది అవుతుందని లోకేశ్‌కు పార్టీ నేతలే చెప్పారు. వారి సలహాలను స్వీకరించిన లోకేశ్.. యువగళం పాదయాత్ర పున:ప్రారంభ తేదీని వాయిదా వేసుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. త్వరలోనే నాయకులతో చర్చించి యువగళం పాదయాత్ర తేదీలను ఖరారు చేయనున్నారు.మరోవైపు కక్ష సాధింపుతో అనేక కేసులు తెరపైకి తెచ్చి టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబును ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని టీడీపీ నేతలు కన్నెర్రజేస్తున్నారు. ఈ సమయంలో లోకేష్ ఢిల్లీలో ప్రతినిత్యం అడ్వకేట్లతో సంప్రదింపులు చేయడం చాలా అవసరమని టీడీపీ ముఖ్యనేతలు అభిప్రాయపడ్డారు. పాదయాత్రలో ఉంటే న్యాయవాదులతో సంప్రదింపులు, ఇతర కార్యక్రమాల పర్యవేక్షణ కష్టం అవుతుందని లోకేష్‌తో ముఖ్యనేతలు చెప్పగా.. యువనేత పాదయాత్రను వాయిదా వేసుకున్నారు. ఇదిలా ఉంటే.. లోకేష్‌ను కూడా అక్రమంగా అరెస్టు చేస్తే.. అదే ముహూర్తానికి పాదయాత్ర మొదలుపెట్టేందుకు ఆయన సతీమణి నారా బ్రాహ్మణి సిద్ధమయ్యారు. ఆమెకు ఇప్పటికే అన్ని విషయాలను కుటుంబసభ్యులు వివరించినట్లు తెలుస్తోంది. బ్రాహ్మణి పాదయాత్ర చేస్తే ప్రజల్లో సానుభూతి ఎక్కువగా వస్తుందని టీడీపీ నేతలు అంచనా వేస్తున్నారు. ఇక బ్రాహ్మణి పాదయాత్ర అంటూ వస్తున్న వార్తల నేపథ్యంలో అధికారపార్టీ నేతల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే చంద్రబాబు అరెస్టుతో ప్రజల్లో టీడీపీ పట్ల సానుభూతి వస్తుందని వైసీపీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఊహించినదానికంటే ఎక్కువగా నిరసనలు, సానుభూతి ఉందనేది అధికారపార్టీ ఎమ్మెల్యేల మాట. చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను అక్టోబరు3న విచారించాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. తనపై నమోదైన కేసును కొట్టివేయడానికి నిరాకరిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ చంద్రబాబు సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.



## అల్లాహ్ దీవెనలు మన రాష్ట్రంపై ఉండి..

# అందరికీ మంచి జరగాలి

- ముస్లిం సోదర సోదరీమణులకు మిలాద్ ఉన్ నబీ సీఎం జగన్ శుభాకాంక్షలు



అమరావతి, సెప్టెంబర్ 28 (మనం న్యూస్): ఈద్ మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలకు సీఎం వైఎస్ జగన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ శాంతి కోసం మానవాళికి విలువైన సందేశాలు ఇచ్చిన మహోన్నత వ్యక్తి మహ్మద్ ప్రవక్త. నేడు ఆయన జన్మదినం సందర్భంగా ఆ అల్లాహ్ దీవెనలు మన రాష్ట్రంపై ఉండి, అందరికీ మంచి జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ముస్లిం సోదర సోదరీమణులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు సీఎం జగన్.. అయితే.. సూఫీ లేదా బరేల్వి ముస్లింలు ఇస్లాం యొక్క చివరి ప్రవక్త ముహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని ఈద్ మిలాద్-ఉన్-నబీ లేదా ఈద్-ఎ-మిలాద్‌గా జరుపుకుంటారు. దీనిని వ్యవహారిక అరబిక్లో నబీద్, మౌలిద్ అని కూడా పిలుస్తారు. ఈ పండుగను ఇస్లామిక్ క్యాలెండర్లో మూడవ నెల అయిన రబీ అల్-అవ్వల్ సందర్భంగా సూఫీ, బరేల్వి ముస్లింలు జరుపుకుంటారు. ఈ పండుగను మవ్లీద్ అని కూడా పిలుస్తారు, దీనర్థం అరబిక్లో పుట్టుక. మవ్లీద్ వాలాద అనే పదం నుంచి ఉద్భవించింది, అంటే పుట్టడం అని అర్థం. అరబిక్లో 'నబీ' అనే పదానికి 'ప్రవక్త' అని అర్థం. మొత్తంగా ఈద్ మిలాద్-ఉన్-నబీ అంటే ప్రవక్త పుట్టిన పండుగ అని అర్థం వస్తుంది. ముహమ్మద్ ప్రవక్త దేవుని నుంచి వచ్చిన దూత అని ముస్లింలు నమ్ముతారు, దయ, ధర్మబద్ధమైన జీవితాలను ఎలా జీవించాలో ప్రజలకు చూపించడానికే ముహమ్మద్ను అల్లాహ్ పుట్టించాడని విశ్వసిస్తారు.

## వైఎస్సార్ వాహన మిత్ర 5వ విడత నిధుల విడుదల

(మొదటిపేజీ తరువాయి)

చేస్తుంది. ఈ పథకం కింద 2,75,931 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చే కూరనుంది. రూ.275.93 కోట్ల ఆర్థిక సహాయం చేకూరనుంది. వైఎస్సార్ వాహన మిత్ర పథకం కింద ఇప్పటి వరకు ప్రభుత్వం 1302 కోట్లు అందించింది. కాగా.. నేటి పర్యటన కోసం సీఎం జగన్ ఉదయం 10.15 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయల్దేరనున్నారు. విద్యాధరపురం స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని, బటన్ నొక్కి నిధులు విడుదల చేస్తారు. సభ ముగిసిన అనంతరం తిరిగి తాడేపల్లి చేరుకుంటారు. ఈ మేరకు జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది.

# టీడీపీతో కలిసి సమస్యలపై పోరాడాలి



మంగళగిరి, సెప్టెంబర్ 28 (మనం న్యూస్): వారాహి యాత్ర 4వ దశను విజయవంతం చేయాలని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లాల అధ్యక్షులు, నగర అధ్యక్షులతో సమావేశమైన నాదెండ్ల.. వారాహి నాలుగో దశ యాత్ర, టీడీపీతో కలిసి ఎన్నికల్లో పోటీ, పార్టీ కార్యక్రమాల నిర్వహణ, పార్టీ సంస్థాగత అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. అక్టోబరు 1న అవనిగడ్డలో వారాహియాత్ర ప్రారంభమవుతుందని, తదుపరి ప్రణాళికను కార్యక్రమాల నిర్వహణ కమిటీతో చర్చించిన తర్వాత ప్రకటిస్తామన్నారు. తెలుగుదేశం చేస్తున్న ఆందోళనలకు జనసేన మద్దతు విషయంలో ఏ విధంగా ముందుకు వెళ్లాలో పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఎక్కడా పొరపొచ్చాలు రాకుండా చక్కటి సమన్వయంతో ఉమ్మడి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. త్వరలోనే ఉమ్మడి కార్యాచరణ సిద్ధమవుతుందని, అప్పటి వరకు సమయానుకూలంగా పార్టీ నియమావళికి లోబడి ముందుకెళ్లాలని సూచించారు. తెదేపాతో కలిసి ఉమ్మడిగా పోటీ చేయాలన్న నిర్ణయాన్ని ప్రజలంతా స్వాగతిస్తున్నారని సమావేశంలో పాల్గొన్న జిల్లా, నగర అధ్యక్షులు వెల్లడించారు. వైకాపా విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం రాబోయే ఎన్నికల్లో జనసేన-తెలుగుదేశం కలిసి పోటీ చేయాలని పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ తీసుకున్న నిర్ణయానికి ఈ సమావేశం ఆమోదం తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మానించింది.

### సమన్వయ కమిటీ చైర్మన్‌గా నాదెండ్ల

అమరావతి, సెప్టెంబర్ 28 (మనం న్యూస్): జనసేన, తెలుగుదేశం సమన్వయ కమిటీ చైర్మన్‌గా నాదెండ్ల మనోహర్‌ను పవన్ కళ్యాణ్ నియమించారు. వచ్చే ఎన్నికలకు జనసేన టీడీపీ కార్యకర్తలు కలిసి పని చేసేలా ఈ సమావేశంలో నాదెండ్ల మనోహర్ జనసేన నాయకులకు దిశానిర్దేశం చేశారు. మంగళగిరి జనసేన కార్యాలయంలో నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన గురువారం సమావేశం జరిగింది. ఈ భేటీ కొద్దిసేపటి క్రితమే ముగిసింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు, నగర అధ్యక్షులు హాజరయ్యారు. పవన్ కళ్యాణ్ జనసేన టీడీపీ పొత్తు అంశంపై స్పష్టమైన ప్రకటన చేసిన క్రమంలో క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణ, వారాహి విజయ యాత్రపై చర్చించారు.

# రాష్ట్రంలో పోలీసుల రాజ్యం

- టిడిపి నాయకులపై తప్పుడు కేసులు

అమరావతి, సెప్టెంబర్ 28 (మనం న్యూస్): రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తోందని మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడారు. ''జగన్ మోహన్ రెడ్డి చంద్రబాబుపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్ లక్ష కోట్ల అవినీతి చేశారని సీబీఐ కేసు పెట్టింది. రూ.43 వేల కోట్లు సీబీఐ అధికారులు జప్తు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా చంద్రబాబుని అరెస్టు చేశారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల ఏం చెబితే అదే పోలీసులు చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రభుత్వ చర్యలను ఖండిస్తే టీడీపీ నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారు.'' అని ధ్వజమెత్తారు. ''కోడి కత్తి డ్రామాలు ఆడి జగన్ సీఎం అయ్యారు. పట్టిసీమ కట్టినోడు జైలులో ఉంటే పైపులు పీకుతాను అన్నోడు అధికారంలో ఉన్నాడు. బాబాయ్ హత్య కేసును పక్కదారి పట్టించడానికే చంద్రబాబుపై కేసులు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై వైసీపీ ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతుంది. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు, తెలుగువాళ్లు ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు చేపడుతున్నారు. లోకేశ్ పాదయాత్రను అడ్డుకోవడానికి ఆయనపై కేసులు పెట్టారు. రాజమండ్రి జైలులో చంద్రబాబుకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. భోజనానికి టేబుల్ ఏర్పాటు చేయమని కోరితే కోర్టు చెబితే చేస్తాం అంటున్నారు. కార్యకర్తలు ప్రతీ ఇంటికి వెళ్లి వైసీపీ చేస్తున్న ఆరాచకాలు వివరించాలి. తప్పుడు ఓట్లు రాష్ట్రంలో చేర్పిస్తున్నారు. నూతన సాంకేతికతను ఉపయోగించి తప్పుడు ఓట్లు చేరుస్తున్నారు. దీన్ని తెలుగుదేశం కార్యకర్తలు అడ్డుకోవాలి. భారత రాజ్యాగాన్ని మనందరం రక్షించాలి.'' అని దేవినేని ఉమ కోరారు.



## జగన్‌తో అదానీ భేటీ

అమరావతి, సెప్టెంబర్ 28 (మనం న్యూస్): ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితో ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ భేటీ అయ్యారు. అంతకుముందు స్పెషల్ ఫ్లైట్‌లో గన్నవరం వచ్చిన అదానీ.. అక్కడి నుంచి నేరుగా తాడేపల్లి సీఎం నివాసానికి చేరుకున్నారు. అనంతరం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌తో గౌతమ్ అదానీ సమావేశమయ్యారు. దాదాపు గంటన్నర నుంచి ముఖ్యమంత్రి జగన్‌తో గౌతమ్ అదానీ సమావేశం కొనసాగుతుంది. విశాఖపట్నంలో డేటా సెంటర్, గంగవరం, కృష్ణపట్నం పోర్టు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై చర్చ జరుగుతున్నట్లు సమాచారం. మరోవైపు విశాఖపట్నంలో డేటా సెంటర్ ను అదానీ సంస్థ ఏర్పాటు చేస్తుంది. మొన్న మే నెలలో అదానీ డేటా సెంటర్ కు సీఎం జగన్ శంకుస్థాపన కూడా చేశారు. దాని కోసం ప్రభుత్వం 190 ఎకరాల భూమిని కేటాయించింది. దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ ను అదానీ గ్రూప్ విశాఖలో నిర్మిస్తుంది. అంతేకాకుండా.. రాష్ట్రంలో అదానీ గ్రూప్ భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. ప్రస్తుతానికి అదానీ చేతిలో రాష్ట్రంలోని రెండు అతిపెద్ద పోర్టులు గంగవరం, కృష్ణపట్నం ఉన్నాయి. ఇవి కాకుండా.. 15 వేల మెగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ ప్లాంట్‌ను రాష్ట్రంలో స్థాపిస్తుంది అదానీ గ్రూప్.

## పార్టీ ప్రతిష్ట, సమగ్రతకు భంగం కలిగించొద్దు

(మొదటిపేజీ తరువాయి)

ఉజ్వల భవిష్యత్తు కోసమే పవన్ కల్యాణ్ నిర్ణయాలు ఉంటాయని నాగబాబు తెలిపారు. అధ్యక్షుడు అన్ని వైపుల నుంచి ఆలోచించి, వివిధ అంశాలపై నిర్దిష్టమైన వ్యూహాత్మక విధానాన్ని కలిగి ఉంటారని పేర్కొన్నారు. బాహ్య ఒత్తిళ్ళను ఎదుర్కోవడానికి పార్టీ స్థిరంగా ఉంటుందని.. కొన్ని నిర్ణయాలు పార్టీలోని కొంత మంది వ్యక్తులకు స్వల్పకాలిక వ్యక్తిగత ఇబ్బందులకు గురి చేయవచ్చని చెప్పుకొచ్చారు. కానీ అంతిమంగా ఈ నిర్ణయాలు రాష్ట్ర, దేశ ఉన్నతమైన ప్రయోజనాలకు మేలు చేసే విధంగా తీసుకుంటారని నాగబాబు అన్నారు. పార్టీని బలపరిచేందుకు అన్ని ఎన్ఆర్ఐ జనసేన విభాగాలు కలిసికట్టుగా పని చేయాలని కోరారు. పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగు వేయాలని మనస్ఫూర్తిగా ప్రోత్సహిస్తున్నామని.. మనందరం కలిసికట్టుగా, ఐకమత్యంతో పార్టీని ముందుకు తీసుకెళ్లదామని నాగబాబు కార్యకర్తలకు సూచించారు.

## చంద్రబాబు అరెస్ట్‌పై వైసీపీలో వ్యతిరేకత

(మొదటిపేజీ తరువాయి)

పద్ధతి కాదని.. బాబును అరెస్ట్ చేయాలనే పనికిమాలిన సలహాలు ప్రశాంత్ కిషోర్ ఇచ్చారని కోటంరెడ్డి స్పష్టం చేశారు. వైసీపీలో పరిస్థితి బాగోలేదు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అన్నీ చేసినా గెలవలేకపోయిందని గుర్తు చేశారు. అభివృద్ధి లేదు.. ఉద్యోగాలు లేవు, వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఓ చేత్తో ఇచ్చి మరో చేత్తో తీసుకుంటున్నారన్న అభిప్రాయం ప్రజల్లో ఉందని.. జగన్ ప్రశాంత్ కిషోర్ మాట వినలేదని ఆ పారిశ్రామికవేత్త తనతో చెప్పారన్నారు. చంద్రబాబుది అక్రమ అరెస్ట్ అని అందరికి అర్థమవుతోందన్నారు. చంద్రబాబును సీఐడీ పోలీసులు అరెస్ట్ చేసినప్పటి నుండి ఆయన యాక్టివ్‌గా ఉన్నారు. నెల్లూరులోని ఇతర టీడీపీ నేతల కన్నా ఎక్కువగా ఆందోళనలు చేస్తున్నారు. మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ వైసీపీకి ఎంత నష్టం కలిగిస్తుందో వివరిస్తున్నారు. సోషల్ మీడియాలో ఆయన కామెంట్లు వైరల్ అవుతున్నాయి. ఆయన వైసీపీ నుంచి రావడంతో.. చంద్రబాబు అరెస్టుపై ప్రధానంగా వైసీపీలో ఏమనుకుంటున్నారో విశ్లేషిస్తున్నారు. రెండు రోజుల కిందట ఆయన రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కింద ఏర్పాటు చేసిన సెంటర్ల సందర్శనకు, బహిరంగ చర్చకు వైసీపీ సిద్ధమా? అని సవాల్ కూడా చేశారు. మధ్యవర్తులుగా మేధావులను జయప్రకాష్ నారాయణ, జేడీ లక్ష్మినారాయణ తీసుకురావచ్చునని, లేదా వైసీపీకి నచ్చిన వారిని తేవచ్చునని అన్నారు. దీనికి తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందన్నారు. అన్ని స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సెంటర్లకు మీడియాతో సహ వస్తే అక్కడే లెక్కలు తెలుస్తామన్నారు. ఈ బహిరంగ చర్చకు సాక్షి పేపరు, టీవీ వచ్చినా పర్వాలేదని తమకు అభ్యంతరం లేదని కోటంరెడ్డి స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ 34 పాలిటెక్నికల్, 6 ఇంజనీరింగ్ కాలేజీలు, కీయ మోటార్స్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేశారు. 2019లో దేశంలోనే స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఏపీకి మెదటి స్థానం వచ్చింది.

## నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుద్దాం



చిత్తూరు, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ పురందేశ్వరి మార్గదర్శకత్వం మేరకు ఈనెల 28 నుండి 30 వరకు ప్రవాస్ యోజన కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతుంది. ఈ ప్రవాస్ యోజన లో బిజెపి సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం కొత్త కార్యకర్తలను గుర్తించడం నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పోలింగ్ బూత్ కేంద్రాల వారీగా వివరించడం జరుగుతుంది.ఇందులో భాగంగా నేడు చిత్తూరు నగరంలోని గ్రీమ్స్ పేట పరిధిలోని పోలింగ్ బూత్ 111,112,113 బాలాజీ నగర్ ప్రాంతంలో ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేష్, ప్రవాస్ ఇంచార్జ్ బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సి. బాబు, స్థానిక నాయకులు రామమూర్తి, సుబ్రహ్మణ్యం, జయలక్ష్మి, నాగరాజు, బాలాజీ, రెడ్డి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జనం



రామచంద్రాపురం, సెప్టెంబర్ 28, మనం న్యూస్: మండలంలోని సి రామాపురం సమీపంలో గల అక్షయ క్షేత్ర సముదాయం వద్ద పీడియం సంస్థల అధినేత పి దామోదరం ఈనెల 18న వినాయక చవితి పురస్కరించుకుని ఏర్పాటుచేసిన వినాయకుని ప్రతిమకు 11 రోజులు అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు తో పాటు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఇందులో భాగంగా 11వ రోజు శుక్రవారం తిరుపతి రూరల్ చిగురు వాడ సర్పంచ్ ముచ్చేలి ప్రదీప్ రెడ్డి నిమజ్జనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వ హించారు అనంతరం వినాయకుడి ప్రతిమను ట్రాక్టర్లు అమర్చి మేళతాళాలు మంగళ వాయిద్యాలు చెక్కల భజనలు కోలాటం మధ్య అంగరంగ వైభవంగా వినాయకుడి ప్రతిమను ఊరేగింపుగా రామాపురం, రామచంద్రాపురం, గంగిరెడ్డిపల్లి, పీవీ పురం ,బలిజపల్లి, సంజీవరాయపురం ప్రధాన రహదారి మీదుగా రాయలచెరువు జలకలకు చేరుకుని అక్కడ స్వామివారిని చెరువు వద్ద దింపి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామివారిని ట్రాక్టర్ నుంచి కిందకు దింపి యువత గణపతి బొప్పా మోరియా అనే నామస్మరణలతో రంగులు చల్లుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించి రాయల్ చెరువు నీటిలో నిమజ్జనం చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు కార్యక్రమంలో పి సందీప్ , కె మోహన్ రెడ్డి, ప్రసాద్ బాబు, చరణ్ రాజ్, ప్రవీణ్,జయ, చక్రి, జ్యోతి కుమార్ పెద్ద ఎత్తునయువత పాల్గొన్నారు

## నాగేశ్వరరావుకు ముక్కంటి ప్రసాదాలు అందజేసిన కోటేశ్వరబాబు



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 28, మనం న్యూస్: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎంవీఎల్ నాగేశ్వరరావుకు ఎన్ సీఆర్ సీ ఏపీ డిప్యూటీ ఛైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి ముక్కంటి తీర్థ ప్రసాదాలు అందించారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం గురువారం తిరుపతికి విచ్చేసిన డాక్టర్ నాగేశ్వరరావును ఎన్ సీఆర్ సీ ఏపీ డిప్యూటీ ఛైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి, రాష్ట్ర కో-ఆర్డినేటరు ఆదురు బాలాజీ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముక్కటి శేషవస్త్రంతో సత్కరించి ముక్కంటి తీర్థ ప్రసాదాలను అందజేశారు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ప్రతినిధులు చేస్తున్న సేవా కార్యక్రమాలు గురించి చర్చించారు.

## అధికార నంది వాహనంపై ఊరేగిన లంబోదరుడు

కాణిపాకం, సెప్టెంబర్ 28, మనం న్యూస్: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా అధికార నంది వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు ఈ కార్యక్రమానికి కాణిపాకంవళ్ళు వర్ వంశస్థులు ఉపాయదారులుగా వ్యవహరించారు ఉదయం స్వామి వారి మూల విరాట్ కు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా మూలరాటకు ప్రత్యేక అలంకరణ చేసి గోపదీప నైవేద్యాలను సమర్పించిన అనంతరం భక్తులకు సర్వదర్శనానికి ఉంచారు అనంతరం రాత్రి సిద్ధిబుద్ధి సమేతంగా వినాయక స్వామి వారికి ఉభయ దారులు ఉభయ వరుసతీసుకురాగా ఆలయ అలంకార మండపంలో స్వామివారి ప్రత్యేక అలంకరించి పూజలు జరిపారు వేద పండితుల మంత్రి స్వామివారిని అధికారుల నంది వాహనంపై ఆసీనులు చేశారు విద్యుత్ దీపాలంకరణతో వివిధ రకాల పుష్పాల తోనూ అలంకరించిన అధికార నంది వాహనపై గణనాథుడు పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు మంగళ వాయిద్య మేల తాళాల మధ్య సిద్ధి బుద్ధి సమేత వినాయక స్వామి భక్తులకు కన్వీన చేశారు భక్తులు స్వామివారిని దర్శించుకునే వారి మొక్కులను చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో ఈవో వెంకటేష్ మోహన్ రెడ్డి ఏఈఓ ఎస్ వి కృష్ణారెడ్డి ఆలయ అధికారులు ఉభయదారులు భక్తులు పాల్గొన్నారు

# హామీలను నెరవేర్చాం- ఆశీర్వదించండి

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

సోమల, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : ఇచ్చిన హామీలు నెరవేర్చామని రాబోవు ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ ని ఆశీర్వాదించాలని రాష్ట్ర మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం పుంగనూరు రూరల్ నందు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం శ్రీ వైఎస్ జగన్ ప్రభుత్వం వచ్చాక సచివాలయం తో పాటు, అర్బికేలు, హెల్త్ క్లినిక్ లు ఏర్పాటు చేశారని అన్నారు.మన ప్రాంతంలో



గతంలో రైతులు విత్తనాల కోసం లైన్‌లో నిలబడి సొమ్మసిల్లి పడిపోయిన ఘటనలు అనేకం ఉన్నాయి. నేడు ఆ పరిస్థితి లేకుండా మొత్తం ఆర్బికేల్లోనే అందుబాటులో ఉంచామని తెలిపారు. మన రైతు భరోసా కేంద్రా



లు ఏర్పాటును పరిశీలించడానికి దేశ, విదేశాల నుండి ప్రతినిధు లు వస్తున్నారుఈరోజు మొత్తం 520 మంది రైతులకు రూ. 1.2 కోట్లు విలువ గల వ్యవసాయ పనిముట్లు అందించాం మని అన్నారు. మన కోసం నిరంతరం కృషి చేస్తున్న సిఎం శ్రీ వైఎస్ జగన్ కు అందరం అండగా నిలవాలని కోరారు.ప్రతి కుటుంభం కు పథకాలు అందే విధంగా పాలన సాగుతోంది. పుంగనూరులో ఒకే కుటుంభం 30 ఏళ్లు పాలించి ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. మన ప్రభుత్వం వచ్చాక ఓటు వేశారా లేదా కూడా చూడకుండా అభివృద్ధి చేశాంప్రతి ఇంటికి కుళాయి ద్వారా నీరు ఇవ్వాలని కృషి చేస్తున్నామని చెప్పారు.ఇప్పటికే ప్రతి గ్రామంలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మించాం. సిఎం శ్రీ వైఎస్ జగన్ 1500 కోట్ల



రూపాయలతో మూడు రిజర్వాయర్లు మం జూరు చేస్తే... టిడిపి నాయకులు కోర్టులో కేసు వేసి అడ్డుకున్నారు. కేసు లు తొలిగిన వెంటనే పనులు చేపడుతాం. ఎన్నికలలోగా పూర్తి చేసి నీరు నిలపాలని భావిస్తున్నాం. యువకులు, పెద్దలు అందరూ సిఎం శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరుతున్నా అని పేర్కొ న్నారు. ఈ కార్యక్ర మంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, జడ్పీ ఛైర్మన్ శ్రీనివా సులు, జెడ్పీ మాజీ ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి, నియోజకవర్గం పరిశీలకులు జింకా చలపతి జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, డిపిఒ లక్ష్మి ఎంపీపీ భా స్కర్ రెడ్డి నాయకులు కొండవీటి నాగభూషణం, వెంకటరెడ్డి యాదవ్, అలీంబాషా, చంద్రారెడ్డి యాదవ్, రాజశేఖర్ రెడ్డి, చెంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా సమస్యలపై అవగాహన సదస్సు

బంగారుపాలెం, సెప్టెంబర్ 28, మనం న్యూస్: ఐసిడిఎస్ కార్యాలయం భవనంలో గ్రేట్ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో గురువారం ఐసిడిఎస్ కార్యాలయము మహిళాలకు మానవ అక్రమ రవాణా అను అంశాలపై అవగాహన సదస్సు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు శేషాద్రి నిర్వహించారు. బంగారుపాళ్యం లోని మహిళా సభ్యులకు ఐసిడిఎస్ ఆఫీస్ నందు ఈరోజు బంగారుపాళ్యం గ్రేడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా అను అంశం పై మూమెంట్ ఇండియా మరియు గ్రామ జ్యోతి సహకారంతో మహిళలకు అవగాహన సదస్సు. గ్రేడ్స్ సంస్థ అధ్యక్షులు శేషాద్రి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను ప్రతి ఒక్కరు ఖండించి మహిళలు , బాలలను మత్తు పదార్థాలు వాడకుండా, బాల్య వివాహాలు జరగకుండా చూసు కోవాలన్నారు. మహిళలను ఇతరదేశాలకు వెళ్ళేందుకు డబ్బు ఆశ చూపించి అమ్మేస్తున్నారు. ఇటువంటి వారిని గుర్తించి పోలీస్ లకు అప్పగించాలన్నారు. ఈ సదస్సులో ముఖ్య అతిధిగా విచ్చేసిన బంగారుపాళ్యం ఐసిడిఎస్ అంగనవాడి సూపర్‌వైజర్ రెడ్డి రాణి మాటలాడుతూ మహిళలు కొన్ని జాగ్రత్తలు తీసుకొని మానవ అక్రమ రవాణా గురించి తెలుసుకొని మాకు గాని, పోలీస్ వారికి గాని గ్రేడ్స్ స్వచ్ఛంద సంస్థవారికి గాని తెలియపరిస్తే తగు చర్యలు తీసుకొంటాము అన్నారు. చివరనసాం స్కృతిక కార్యక్రమాలు నాటికి మహిళలచే ప్రదర్శించడం జరిగింది. సూపర్‌వైజర్ జయశ్రీ మాట్లాడుతూ ఈ యొక్క మానవ అక్రమ రవాణా ఇప్పటికీ జరుగుతుండడం చాలా బాధాకరం ఖచ్చితముగా ఇలాంటి దుర్ఘటనలను మనమందరం ఖండించ వలసిన అవసరం ఉన్నది దీని వలన చాలామంది పిల్లలు మహిళలు నరకయాతన అవలంబిస్తున్నారు తద్వారా వారి కుటుంబాలు కూడా క్షోభకు గురవుతుశీదన్నారు.అనంతరం ఐసిడిఎస్ బంగారుపాళ్యం క్లస్టర్ హేమ సూపర్‌వైజర్ మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా అనేక చిన్నారులు మరియు మహిళలు చోబకు గురవుతూనే ఉన్నారు. ర



వాణాకు గురి అయిన బాల బాలికలను చాలా చోట్ల హోటల్స్ లో బంగ్లాలలో ఫ్యాక్టరీలలో బాల కార్మికులుగా మార్చడమే కాకుండా అనేక చిత్ర హింసలకు గురి చేయడం అనేది చాలా బాధాకరమైన విషయం. చాలా సందర్భాలలో ఇలాంటి చిన్నారులను దొంగతనాలకు మరియు ఇతరత్రా అసాంఘిక కార్యక్రమాలకు ఉపయోగించుకోవడం చాలా శోచనీయమన్నారు. ఈ యొక్క మానవ అక్రమ నివారణలో భారీ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రాా సిబ్బంది జయశ్రీ, రెడ్డీరాణి, హేమ సూపర్ వైసర్స్ , అంగవాడి టీచర్స్ దీప , జానకి, గ్రేడ్స్ సేవా సంస్థ సిబ్బంది ముజాహిద్ 60 మంది మహిళలు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక మృతిపై రాజకీయం తగదు

- భవ్యశ్రీ అనుమానస్పద మృతిపై మహిళా కమిషన్ ఆరా
- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన గజ్జల లక్ష్మి



చిత్తూరు,సెప్టెంబర్ 28, మనం న్యూస్: మైనర్ బాలికలు బాధితులైన ఘటనలపై రాజకీయాలు చేయడం మంచిదికాదని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు శ్రీమతి గజ్జల లక్ష్మి హితవు పలికారు. చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం వేణుగోపాలపురానికి చెందిన భవ్యశ్రీ(17) అనుమానాస్పద మృతిపై ఆమె గురువారం ఆరాతీశారు. ఘటన వెలుగుచూసిన రోజే బాధితురాలి తల్లిదండ్రులతో, చిత్తూరు ఎస్పీ రిశాంత్రెడ్డితో ఫోన్లో మాట్లాడిన గజ్జల లక్ష్మి తాజాగా మరోమారు స్పందించారు. పెనుమూరు పోలీస్‌స్టేషన్కు వచ్చి ఎస్ఐతో మాట్లాడి భవ్యశ్రీ మృతిపై వినిపిస్తున్న వ



దంతులపై నిజనిజాల్ని త్వరగా తేల్చాలని కోరారు. ఇప్పటికే అనుమానితుల్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని ఎస్ఐ ఆమెకు చెప్పారు. భవ్యశ్రీ బాడీ పోస్టుమార్టంలో తీసిన అవశేషాలను ఫోరెన్సిక్ ల్యాబ్కి పంపించామని, రిపోర్ట్ రాగానే వాస్తవాలు తెలుస్తాయన్నారు. మైనర్ బాలికపై ఏదైనా అఘాయిత్యం జరిగిందని తేలితే.. దోషులు ఎంతటి వారైనా వారికి కఠినంగా శిక్షలు పడేలా దర్యాప్తు కొనసాగించాలని గజ్జల లక్ష్మీ కోరారు. అనంతరం భవ్యశ్రీ నివాసానికి వెళ్లి ఆమె తల్లిదండ్రులను కలిసి ధైర్యం చెప్పారు. భవ్యశ్రీ కుటుంబ దీనస్థితిని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వసాయం అందేలా చూస్తామని మహిళా కమిషన్ తరపున గజ్జల లక్ష్మి భరోసానిచ్చారు. మహిళా కమిషన్తో పాటు ప్రభుత్వం, న్యాయవ్యవస్థలు మహిళల పక్షాన నిరంతరం పనిచేస్తున్నాయని, ప్రతిపక్షాలు మైనర్ బాలికల విషయాల్లో దిగజారుడు రాజకీయాలు మానేస్తే ప్రజలు హర్షిస్తారని గజ్జల లక్ష్మి తెలిపారు.

## ఇంజినీరింగ్ కళాశాలలో అక్టోబర్ 3న పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్లు

కుప్పం, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : స్థానిక కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం పాలిటెక్నిక్ కోర్సుకు అక్టోబర్ 3 న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సుధాకర్ బాబు తెలిపారు 10వ తరగతి పూర్తియిన విద్యార్థులు అడ్మిషన్లు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు సిఎస్‌సి, ఈసిఈ, ఈఈఈ మరియు మె కానికల్ డిప్లమా కోర్సులకు అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు అ భ్యర్థులు 10 తరగతి ధ్రువీకరణ పత్రంతో పాటు 4నుండి 10 వతర గతి వరకు స్టడీ, టిసి, కుల ధృవీకరణ, పత్రాలు, తీసుకోరావాలని కోరారు మరింత సమాచారం కొరకు 9542423396 నెంబర్‌ను సంప్రదించగలరు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారికి వెండితట్ట విరాళం



కాణిపాకం, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : శ్రీ స్వామివారి వెండి తట్ట విరాళం సుమారు బరువు 1 కేజీ, సుమారు విలువ - 85,000 రూపాయలు, దాత - శాంతా చారి గారు, వాల్మీకిపురం, అన్నమ య్య జిల్లా, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అంద జేసిన సూపర్డెంట్ కోదాడపాణి, తదితరులు ఉన్నారు.

## పిఈఎస్‌లో వైద్య కళాశాలలో యాంటీ ర్యాగింగ్ మీటింగ్ కార్యక్రమం



కుప్పం, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : పిఈఎస్ వైద్య కళాశాల నందు యాంటీ ర్యాగింగ్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి,పి ఈ ఎస్ వైద్య కళాశాల డీన్ ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్ ఆర్ కృష్ణారావు మాట్లాడుతూ 2023 - 24 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ తీసుకున నూతన విద్యార్థులు, త్వరలో తరగతులు ప్రారంభం కానున్న సందర్భంగా, పి ఈ ఎస్ వైద్య కళాశాల నందు యాంటీ ర్యాగింగ్ కు తీసుకోవాల్సిన ముందుజాగ్రత్తలు గురించి తెలిపారు. సీనియర్ విద్యార్థులకు ర్యాగింగ్ కు పాల్పడాడితే ఎలాటి శిక్షలు వర్తిస్తాయని తెలిపారు. పి ఈ ఎస్ వైద్య కళాశాల ర్యాగింగ్ ఫ్రీ క్యాంపస్ అని, ఇక ముందుకూడా అలాగే ఉటుందని తెలిపారు. ఇందుకు సహరిస్తున్న, హాస్టల్ వార్డెన్స్, అధ్యాపకులు మరియు పోలీస్ సిబ్బంది కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి,పి ఈ ఎస్ వైద్య కళాశాల డీన్ ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్ ఆర్ కృష్ణారావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రమణ్య, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ర్యాలీ సుబ్బారావు, గుడుపల్లె సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ లక్ష్మీకాంత్, అధ్యాపకు, సీనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో గురువారం భగత్ సింగ్ 116వ జయంతిని ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కత్తి రవి సమాఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చెవిరెడ్డి సేవలు మరువలేనివి

- సర్పంచ్ సాకిరి భూపాల్



చిన్నగొట్టిగల్లు, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు చేస్తున్న సేవలు మరువలేనివని భాకరాపేట సర్పంచ్ సాకిరి భూపాల్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో భాకరాపేటలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ఆర్సీపీ డివిజన్ అధ్యక్షుడు తమ్మిశెట్టి గురుశంకర్ మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను సొంత కుటుంబంగా భావించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ,ప్రతి కుటుంభ యోగక్షేమాలు చూస్తున్నారని అన్నారు.చంద్రగిరిలో మునుపెన్నడూ ఏ ఎమ్మెల్యేకు కూడా సాధ్యం కానీ, చేయలేనన్ని అభివృద్ధి కార్యక్రమాలన్నీ, ఒక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తోనే సాధ్యమెంద అన్నారు. చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి రాష్ట్రానికి ఆదర్శప్రాయం అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల కంటే మరీ ఎక్కువగా, చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వ్యక్తిగతంగా చేయూతనిచ్చేలా పలు సేవా కార్యక్రమాలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తైదుల రమణ, వైస్ సర్పంచ్ ఉమామహేశ్వర్, షాబాద్ అలీఖాన్, ఆకులమణి, నాగప్ప, కుమ్మరపల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

## మృతిపై సమగ్ర విచారణ చేపట్టండి



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం వేణుగోపాలపురంకు చెందిన మునిక్రిష్ణ, పద్మావతి దంపతుల కుమార్తె భవ్యశ్రీ మృతిపై సమగ్ర విచారణ జరపాలని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి కోరారు. భవ్యశ్రీ ఇంటర్మీడియట్ మొదటి ఏడాది చదువుతూ ఉండిన భవ్యశ్రీ ని నలుగురు యువకులు ఆమె వెంట పడి తరచూ వేధించే వారని ఇటీవల కాలంలో ఆ యువకుల వేధింపులు ఎక్కువ కావడం వల్ల నే భవ్యశ్రీ 20వ తేదీ గ్రామ సమీపంలోని బావిలో శవమై కనిపించిందన్నారు. భవ్యశ్రీ మరణంపై తమకు అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. భవ్యశ్రీ మరణం వెనుక ఆమెను వేధించిన యువకుల హస్తం ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. భవ్యశ్రీ ఇంటి నుంచి వెళ్లిన మరుదినమే ఆమె తల్లిదండ్రులు పెనుమూరు పోలీసులకు ఫిర్యాదు చేశారని ఆయన గుర్తు చేశారు. పోలీసులు సకాలంలో స్పందించి ఉంటే ఈ ఘోరం జరిగి ఉండేది కాదని వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి అబిప్రాయపడ్డారు. భవ్యశ్రీ మరణానికి కారకులు ఎంతటి వారైనా చట్టపరంగా శిక్షించాలని ఆయన డిమాండు చేశారు. భవ్యశ్రీ మరణంపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. భవ్యశ్రీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఫ్రెండ్లీ పోలీసు వ్యవస్థను నడుపుదాం

మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 28, మనం న్యూస్ :ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను నడపాలని మదనపల్లె రూరల్ సీఐ సత్యనారాయణ సూచించారు. తన కార్యాలయంలో ఎస్సైలు, పోలీసులతో గురువారం సీఐ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీసులు స్టేషన్ కే పరిమితం కాకుండా పల్లెబాట చేపట్టి ప్రజలతో మమేకం కావాలని ఆదేశించారు. తద్వారా ప్రజా సమస్యలు అక్కడికక్కడే పరిస్కారం అవుతాయని నేరాల నియంత్రణ సులభతరం అవుతుందని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను నడపడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు.



ఈ సమావేశంలో ఎస్ఐ సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్ధరాత్రి చెట్టును ఢీకొన్న కారు

- ఒకే కుటుంబం లోని ఐదుగురికి తీవ్రగాయాలు
- ఒకరి పరిస్థితి ఆందోళనకరం



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 28, మనం న్యూస్ : మదనపల్లె మండలం, సిటీయం రోడ్డులోని ఐదోమైలు వద్ద బుధవారం అర్ధ రాత్రి కారు చెట్టును ఢీకొనడంతో ఒకే కుటుంబంలోని ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా మారింది. రోడ్డు ప్రమాద ఘటనపై బాధితుల కుటుంబీకులు మదనపల్లి రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లెలోని మోతీనగర్ కు చెందిన మహమ్మద్ రజాక్ (45), ఇతని సోదరి సాహీరా భాను(40), బావ మరుదులు మహమ్మద్ సైఫ్(16), సోహెబ్ (10), హసీనా కుబ్రా(13)లు బుధవారం వైద్య చికిత్స కోసం కారులో తిరుపతికి వెళ్లారు. అక్కడ ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో మహమ్మద్ సైఫ్ కు వైద్యం చేయించుకుని తిరిగి అదేరోజే కారులో అందరూ కలసి ఇంటికి బయలు దేరారు. ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలోని మదనపల్లి మండలం సిటిఎం రోడ్డులోని 5వ మైలు పెట్రోల్ బంకు దగ్గర కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చింత చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వీరంతా తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించడంతో అర్ధ రాత్రిలో స్పందించిన పైలెట్, ఈయంటి భార్గవ, దివ్యశ్రీ లు క్షతగాత్రులను హుటా హుటిన మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు గాయపడ్డ వారికి మెరుగైన వైద్య సేవలు అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలు కుంటున్నారు. కాగా ఇందులో మహమ్మద్ సైఫ్ పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రెఫర్ చేశారు. ఈ మేరకు తాలూకా పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉద్యోగుల, నిరుద్యోగుల కుటుంబాలకు వెన్నుపోటు జీపిఎస్ బిల్లు

- ఎస్.టి.యు
- చిత్తూరులో గాంధీ విగ్రహం ఎదుట కొవ్వొత్తుల ప్రదర్శన
- జీపిఎస్ బిల్లు ప్రతుల దగ్ధం



చిత్తూరు, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : మాట తప్పడానికి, మోసం చేయడానికి,అన్యాయానికి జీపీఎస్ బిల్లు నిదర్శనమని, రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ పేర్కొన్నారు.ప్రభుత్వం అసెంబ్లీలో జిపిఎస్ బిల్లును ఆమోదింపజేసిన నేపథ్యంలో ,ఎస్టియు ఆధ్వర్యంలో చిత్తూరులోని గాంధీ విగ్రహం ఎదుట గురువారం సాయంత్రం కొవ్వొత్తులు వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిపిఎస్ బిల్లు ప్రతులను ఎస్టియు నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా గంటా మోహన్ మాట్లాడుతూ తామేమీ కొత్త కోర్కెలు, గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని.. ఎన్నికలకు ముందు సి ఎం గారు ఇచ్చిన స్పష్టమైన హామీని గుర్తు చేస్తున్నామని తెలిపారు. పెన్షన్ అనేది బిక్ష కాదని ఉద్యోగుల హక్కు అని సుప్రీంకోర్టు అభిప్రాయపడుతున్నప్పటికీ తద్విరుద్ధంగా జిపిఎస్ బిల్లును తీసుకురావడం అన్యాయమని విమర్శించారు .ఏ ఒక్క ఉద్యోగికి ఈ బిల్లు ఆమోదయోగ్యం కాదని తెలిపారు. జిపిఎస్ సమర్థిస్తున్న కొన్ని భజన సంఘాల నాయకులు వారు పనిచేస్తున్న కార్యాలయాల్లో, ప్రాంతాల్లో సిపిఎస్ ఉద్యోగులను సమావేశపరిచి జిపిఎస్ కు మద్దతుగా తీర్మానం చేసే ధైర్యం ఉందా అని సవాల్ విసిరారు.ఎస్టియు జిల్లా అధ్యక్షులు దేవరాజులు రెడ్డి మాట్లాడుతూ జిపిఎస్ అనేది గ్యారెంటీ లేని గజిబిజి పెన్షన్ పథకమని విమర్శించారు. ఈ బిల్లు ఆమోదించడమంటే ప్రభుత్వం, ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరించడమేనని అన్నారు .ఎస్ టి యు జిల్లా ఆర్థిక కార్యదర్శి మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ జిపిఎస్ బిల్లు విషయంలో ప్రభుత్వ వైఖరి పట్ల సిపిఎస్ ఉద్యోగులతో పాటు అందరూ ఉద్యోగులు కూడా తీవ్ర ఆవేదన చెందుతున్నారని తెలిపారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేంతవరకు ఉద్యమాలను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా నాయకులు చంద్రన్, పరంధామనాయుడు, కమాలాపతి, కిషోర్ కుమార్ రెడ్డి, సురేష్, కార్తీక్ ,విజయ్, సుధాకర్ రెడ్డి, మధుబాబు, నరహరి, ఓబుల్ రెడ్డి, హరీష్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే చేయూత

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 28, మనం న్యూస్: శ్రీకాళహస్తి నియోజక వర్గంలో నిరుపేదలకు కష్టం వస్తే తాను అండగా ఉన్నానంటూ ఆదు కుంటున్నారు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహస్తి పట్టణంలోని చెంచులక్ష్మి కాలనీకి చెందిన జి కాళయ్య, యం జి స్ట్రీట్ కి చెందిన ఎస్ మహబూబ్ బాషా లు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి ఆకస్మికమృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డిని మృతుల ఇంటికి పంపి వారి కుటుంబ సభ్యులని పరామర్శించి ఆర్థిక సహాయం క్రింద ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున ఇద్దరికి 20,000 వేల రూపాయలను అందజేశారు. వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులకు గోరా, మాజీ కౌన్సిలర్ లతా, బాబు తదితరులు పాల్గొన్నారు.

## మా అడవి తల్లిపైన ఆన చంద్రన్న అవినీతిపరుడు కాదు

- చంద్రబాబు బయటకు రావాలని లంబాడీల నృత్య ఆరాధన
- సాంప్రదాయ వాయిద్యాలతో యానాదుల ఆటవిడుపు
- చంద్రన్న పాలనలో తొమెంతో సంతోషంమా అడవి బిడ్డలకు అపూర్వ అవకాశాలు కల్పించింది
- చంద్రబాబేచంద్రన్న క్షేమంగా రావాలని కులదైవాలకు ప్రార్ధన
- ఆదివాసీల రిలే నిరాహార దీక్ష



చంద్రగిరి ,సెప్టెంబర్ 28, మనం న్యూస్ : మా అడవి తల్లి పైన ఆన వేసి చెబుతున్నాం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సేవకుడే గాని అవినీతిపరుడు కాదంటూ ఆదివాసి గిరిజనులు అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ యానాదులు, లంబాడీలు,ఎరుకల తదితర యస్టీ కులాలవారు నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద గురువారం మేము సైతం చంద్రన్నకు అండగా అంటూ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. నృత్య గానంతో స్వామివారిని ఆరాధిస్తూ సంక్షేమ సారథి చంద్రబాబు నాయుడు త్వరగా బయటికి రావాలని లంబాడీలు ఆరాధ్య ఆరాధించటం అందరిని ఆకట్టుకుంది. తమ సాంప్రదాయ వాయిద్యాలతో యానాదులు దైవ ప్రార్థనలు చేయటం అందరికీ ఆలోచనలు కలిగించింది. చంద్రబాబు కోసం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఆదివాసీ గిరిజనులకు చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తన సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా యానాదులు మాట్లాడుతూ చంద్రన్న పాలనలో తామెంతో సంతోషంగా ఉండినట్లు చెప్పారు. తమ గ్రామాలలో ఎస్టి ఉప ప్రణాళికల నిధులతో ఎన్నో మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలియజేశారు. తమ జాతికి టిడిపి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇచ్చేదాన్ని గుర్తు చేశారు. ప్రజాసేవ ఏ పరమావధిగా భావించి రాత్రి, పగలు కష్టపడి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించిన చంద్రబాబు నాయుడుని కుట్రపూరితంగా అరెస్టు చేయటం తామంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. దీనికి కారకులైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారికి వెనుక ఉన్నవారు త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అందరూ తమ భేదాలు వదిలి ప్రజా నాయకుడు చంద్ర బాబుకు అండగా నిలుద్దామన్నారు. లంబాడి మహిళలు మాట్లాడుతూ ఆ వెంకటేశ్వర స్వామి చంద్రబాబును ఇబ్బంది పెట్టకుండా ప్రజాక్షేత్రంలోకి తీసుకొని రాగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనలో తమ తాండాలు ఎంతగానో అభివృద్ధి చెందాయని తెలియజేశారు. ప్రజా జీవనానికి దూరంగా ఉండే తమ తాండాలలో ఉన్నత మౌలిక సదుపాయాలను కల్పించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. చంద్రబాబు చూపిన చొరవతో తమ బిడ్డలు ఉన్నత విద్యావంతులై ఎన్నో ఉపాధి అవకాశాలు పొందారని చెప్పారు. మాలాంటి ఆదివాసి గిరిజనులకు అన్ని విధాల సంక్షేమ పథకాలు చేర్చిన చంద్రబాబును రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. మరొక్కసారి చెబుతున్నాం ప్రకృతి మాత ఒడిలో నివసించే తామంతా చంద్రబాబు విడుదలయ్యే వరకు తమ వంతు నిరసనలు చేస్తూనే ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.కుల మతాల ప్రార్థనలు చంద్రన్నకు కొండంత అండ...కులాలు, మతాలకు వర్గాలకూ పార్టీలకు అతీతంగా లక్షలాదిమంది చేస్తున్న ప్రార్థనలు చంద్రబాబుకు కొండంత అండనిస్తాయని పులివర్తి నాని అన్నారు చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద గురువారం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఎస్టీ జాతుల వారికి ఆయన సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్రలు పన్నీ చంద్రన్నను అనగదొక్కాలనుకోవటం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేసిన పెద్ద తప్పుగా తెలిపారు. వైసీపీ చేసిన తప్పుకు త్వరలో తగిన ఫలితం అనుభవిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే కాక దేశ విదేశాలలో చంద్రబాబు అవినీతివంతుడు కాదు ప్రజా సేవకుడని ముక్తకంఠంతో ప్రజలు తమ నిరసనలు తెలుపుతూ ఉన్న వైకాపా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా పట్టించుకోకపోవడం వారి అహంకారానికి ఉదాహరణగా చెప్పవచ్చన్నారు. ఏమైనా చంద్రబాబు ప్రజల మనిషిని ప్రజాసేవ కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం యువత భవిష్యత్తు కోసం కడిగిన ముత్యం వలే తిరిగి ప్రజాక్షేత్రంలోకి తొందరలో అడుగు పెట్టగలరని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వందలాదిమంది మహిళలు యువత నాయకులు పాల్గొని తమ సంఘీభావం తెలిపారు.

# ప్రజలే అప్రమత్తమయ్యారు

- చిన్నపిల్లల కిడ్నాపర్లను ఇద్దరిని పట్టుకున్న స్థానికులు

తిరుపతి, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : చిన్నపిల్లల కిడ్నాపర్లు ఇద్దరిని పట్టుకొన్నారు స్థానిక ప్రజలే అప్రమత్తమైనారు.శుక్రవారం నెల్లూరు జిల్లా చెత్త పేపర్లు ఎరుకొనేవాల్లు పిల్లవాణ్ణి కిడ్నాప్ చేస్తున్న సమయంలో స్థానికులు అప్రమత్తమై ఇద్దరి కిడ్నాపర్లను పట్టుకొని వారికి బరిత పూజ చేయగా వారిలో ఒకడు ఇద్దరు పిల్లలను పట్టుకున్నారని ఇంకొకడు పది మంది పిల్లలను పట్టుకొని నెల్లూరులోని కావలి బైపాస్ బ్రిడ్జి కింద నాయకులు వచ్చి వారికి డబ్బులు మందు ఇచ్చి పిల్లలను తీసుకెళ్తున్నారు అన్న సమాచారాన్ని కిడ్నాపర్లు వెల్లడించారు. మామూలుగా కిడ్నాప్ చేసిన పిలలను సాయంకాలం చీకటి పడిన తర్వాత కావలి ఫ్లైఓవర్ బ్రిడ్జి కిందకి పిల్లలను సంచులు పెట్టుకొని ఆటోలో తీసుకెళ్లి అమ్మతో నాయకులకు అందజేస్తున్నామని దానికి వాళ్లకు మందు డబ్బులు ఇచ్చి మళ్లీ పంపుతున్నారని కిడ్నాపర్లు తెలిపారు. ఈ కథనం మేరకు స్థానికులు అప్రమత్తమయ్యారు కావలి ఫ్లైఓవర్ బ్రిడ్జి కిందికి స్థానికులు అందరూ కలిసి వెళ్లి ఆ ముఠా నాయకులను పట్టుకోవాలని. పిల్లల తల్లిదండ్రులు ఆవేదన చెందుతూ ఇలాంటి సంఘటన జరగకుండా చూసుకుండేందుకు తమ వంతు ప్రయత్నంగా స్థానికులు అప్రమత్తమయ్యారు .ఈ సంఘటనలో తిరుపతికి చెందిన కిరణ్ కుమార్ తల్లిదండ్రుల స్థానంలో ఆలోచించి తమ వంతు బాధ్యతగా సోషల్ మీడియాలలో పోస్టులు పెట్టడం గమన్నారహం . ఈ సందర్భంగా అతను ఆవేదన చెందుతూ5 వేలకు కిడ్నాప్ చేస్తున్నారు. 3 లక్షల పిల్లల అదృశ్యం వెనుక వీళ్లది ఒక హస్తం. ప్రజ లు జాగ్రత్త. 2 లక్షల 29 వేల మంది పిల్లల అదృ శ్యం, 63 వేల మంది పిల్లల మరణం వెనుక ప్రభుత్వ వైఫల్యం కన్నా ప్రజల అజాగ్రత్త, బాధ్యతలేమి తనం చాలా ఎక్కువ. కిడ్నాప్ అయినా పిల్లలు ఉగ్ర వాదులుగా మారుతున్నారా, లేక వ్యభిచార గృహలకు వెళుతున్నారా, లేక అవయవాల కోసమా తెలియని దుస్థితి.



ఎవరేమైతే నాకేంటి నేను బాగుంటే చాలు అనే ధోరణి వల్ల సమాజం నాశనం అవుతోంది. సమాజంలో మనం (మీరు) కూడా ఉన్నామని గుర్తుంచుకోవాలి. అప్పుడే మనతో పాటు అందరూ బాగుంటారు. అపరిచితులు మీ వీధిలో కానీ మీ పరిసరాల్లో కానీ తిరుగుతుంటే ఒక కన్ను వేసి ఉంచండి మీకు అను మానం వస్తే ప్రశ్నించండి లేదా భయం వేస్తే 100 కి కాల్ చేయండి వి షయం చెప్పండి తక్షణమే పోలీస్ శాఖ స్పందించి మీ సమస్యను పరిష్క రిస్తుంది. 100 కి కాల్ చెయ్యడం వలన మీరు పోలీష్ స్టేషన్ చుట్టూ తిరి గాలనే భయం వద్దు. ఈ రోజు ఎవరో పిల్లలు కదా కిడ్నాప్ అయింది అ నుకోకండి రేపు మీ పిల్లల వంతు వస్తుంది అప్పుడు ఏడ్చి లాభం ఉండ డు. కనుక తల్లిదండ్రులు తస్మాత్ జాగ్రత్త. ప్రజలు ఐకమత్యంగా ఉంటేనే సమస్యలు తొలగుతాయి. అని తెలిపారు.

## సత్యసాయి జిల్లా వాసి మదనపల్లిలో మృతి



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 28, మనం న్యూస్: సత్యసాయి జిల్లా వాసి మదనపల్లిలో మృతి చెందిన సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. రెండవ పట్టణ ఏఎస్ఐ రమణ కథనం మేరకు.. సత్యసాయి జిల్లా ఓడిస్ మండలం బుచ్చిరాజు పల్లికి చెందిన వలసపల్లి బయప్ప కొడుకు బైరిశెట్టి (70) ఐదేళ్ల క్రితం ఇల్లు వదిలి సత్యసాయి జిల్లా నుంచి మదనపల్లెకు వచ్చి జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి స్థానిక వారపు సంతలోని ఓ హోటల్ వచ్చిన అతను అనారోగ్యం కారణంగా ఇంటికి వెళ్లలేని స్థితిలో అక్కడే ఉండి పోయాడు. రాత్రంతా చలికి వణికిపోయి మృతి చెందాడు. ఉదయం స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడం తో మృతదేహం వద్దకు చేరుకొని పంచనామా నిర్వహించారు. అనంతరం మదనపల్లె ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. జేబులో ఉన్న సెల్ ఫోన్ నెంబర్ ఆధారంగా కుటుంబీకులకు సమాచారం అందించడంతో మృతుని ఆచూకీ లభించింది. కుటుంబీకులు సాయంత్రం పోలీస్ స్టేషన్ కి రాగానే వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించినట్లు ఏఎస్సై రమణ, హెడ్ కానిస్టేబుల్ రామమూర్తి లు తెలిపారు.

## ఎంపీ విజయసాయి రెడ్డికి స్వాగతం

- తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి



తిరుపతి, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : ఎంపీ విజయసాయి రెడ్డికి తిరుపతి ఎంపీ మధ్యలో గురుమూర్తి స్వాగతం పలికారు. గురువారం వైఎస్ఆర్ సీపీ నాయకులు రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తిరుపతి జిల్లా సమీక్ష సమావేశాలలో పాల్గొనేందుకు తిరుపతికి విచ్చేసిన సందర్భంగా ఎంపీ విజయసాయి రెడ్డికి తిరుపతి ఎంపీ మధ్యలో గురుమూర్తి దృశ్యాల వాళ్ళ కప్పి పుష్పం అందించి స్వాగతం పలికారు.

## నేడు పౌర్ణమి గరుడ సేవ

తిరుమల,సెప్టెంబర్ 28, మనం న్యూస్: భాద్రపదమాస పౌర్ణమి గరుడసేవ తిరుమలలో సెప్టెంబరు 29న జరుగనుంది. ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా రాత్రి 7 నుండి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై తిరుమాడ వీధుల లో భక్తులకు దర్శనమిస్తారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసనగా హోమం పూజా



కుప్పం, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :కుప్పం మున్సిపాలిటీకి సంబంధించిప్రతిష్ఠ దేవి దేవాలయము మోడల్ కాలనీ నందు నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని అక్రమ కేసు నుండి త్వరగా విడుదల కావాలని హోమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

## మంత్రి రవీంద్రరాజు,యంపి సిఎం రమేష్ లకు స్వాగతం పలికిన బీజేపీ నాయకులు



శ్రీకాళహస్తి రూరల్, సెప్టెంబర్ 28, మనం న్యూస్: తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయా నికి గురువారం విచ్చేసిన రాష్ట్రీయ స్వయం సేవక్, సంఘటన మంత్రి రవీంద్ర రాజు ,రాజ్యసభ సభ్యులు సిఎం రమేష్ లకు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బిడి బాలాజీ ఆధ్వర్యంలో భాజపా నేతలతో కలిసి స్వాగతం పలికారు. వారికి శ్రీ కాళహస్తీశ్వరా స్వామివారి శేషవస్త్రం కప్పి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఏర్పేడు బీజేపీ మండల ఇంచార్జ్ కుప్ప ప్రసాద్, తొట్టంబేడు మండల ఇంచార్జ్ కొండేటి గోపాల్, తొట్టంబేడు మండల అధ్యక్షులు వేడం కృష్ణయ్య, ఓబీసీమోర్చా జిల్లా కార్యదర్శి మెండు బాల గురవయ్య, దళితమోర్చా నేత పల్లం చెంగ్రాయులు, తొట్టంబేడు మండల ఓబీసీమోర్చా అధ్యక్షులు పుచ్చకాయల రమేష్ యాదవ్, కొండ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి సన్నిధిలో రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్



కాణిపాకం, సెప్టెంబర్ 28, మనం న్యూస్: శ్రీ స్వామి వారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు సీ.ఎం రమేష్, స్వామివారిని దర్శించుకున్నారు, దీనికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదలను అందజేసిన ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి, ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, తదితరులు ఉన్నారు.

## కురబలకోటలో జోరుగా నిమజ్జనం



కురబలకోట, సెప్టెంబర్ 28, మనం న్యూస్: కురబలకోటలో గురువారం వినాయక నిమజ్జనం వైభవంగా సాగింది. డ్రమ్స్ జాగర్లతో ఊరేగించారు. యువత కోలా హలంగా సాగించారు.హేమంత్, సాయి, వెంకటేష్, శెట్టి భాను ప్రకాష్ తదితరులతో పాటు పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు. వీఆర్వో అంజి కుమార్ ఈ సందర్భంగా తోమాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో పేద పండితులతో వేద సదస్సు



కాణిపాకం, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : శ్రీ స్వామివారి 2023 సంవత్సరం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు ఆలయం లోని కళ్యాణ వేదిక నందు వేద సభ (వేద సదస్సు) నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ ప్రముఖ దేవాలయాల నుండి 30 మంది వేద పండితులు విచ్చేసి వేద సభను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ శ్రీ మోహన్ రెడ్డి గారు, ఈ. వో వెంకటేశు గారు, ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి, సూపరిండెంట్లు, కాణిపాకం వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త సందేశం.. మానవాళికి హితోపదేశం

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం సుధాకర్ బాబు

కర్నూలు, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : మహమ్మద్ ప్రవక్త సందేశం సర్వ మానవాళికి హితోపదేశాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎన్ సుధాకర్ బాబు అభిప్రాయపడ్డారు గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు సుధాకర్ బాబు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజుని ప్రశాంతంగా జరుపుకోవడం ఆయన సందేశాన్ని ప్రజలకు అందించడమే నిజమైన పండుగ అని కొన్ని పార్టీలు అధినాయకుల మెప్పు కోసం అల్లర్లు, ఆర్భాటాలు చేస్తే దేవుడు క్షమించడని మహమ్మద్ ప్రవక్త ఇతరులకు సహాయం చేయండి కానీ చెడు చేయవద్దు అన్నాడని ఆయన సందేశాన్ని మనం పాటించి ప్రజల వద్దకు తీసుకొని వెళితేనే నిజమైన పండుగని ప్రవక్త ని మనం గౌరవించిన వారమవుతామని కొన్ని పార్టీలు రోడ్లమీద ఆర్భాటంగా జరుపుకునే వారు ఈ దేశానికి పట్టిపీడిస్తున్న మతతత్వ పార్టీకి మద్దతుదారులు అని అక్కడ ఉన్న వారంతా బిజెపికి సపోర్ట్ చేసేవారే అని బిజెపి ప్రవేశ పెట్టే ఏ బిల్లు కైనా సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తారని బిజెపిని వ్యతిరేకించే పార్టీ ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ముస్లిం మత పెద్దలు చెప్పినట్లుగా రాహుల్ గాంధీ వంక చూడటానికి కూడా మోడీ గుండెల్లో రైలు పరిగెడుతున్నాయని మోడీలో భయం మొదలైందని రాహుల్ గాంధీ ప్రధాని కావాలని దేశానికి మంచి జరగాలని మనమందరం దేవుని ప్రార్థించాలని అలాగే ముస్లిం పెద్దలందరికీ మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలుపుతున్నామని గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరగడం చాలా ఆనందంగా ఉందని మీకందరికీ హదయపూర్వక నమస్కారములు పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని సుధాకర్ బాబు తెలియజేశారు. ముస్లిం మత పెద్దలు సయ్యాద్ షా మాసుం పీర్ సాహెబ్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి సందేశం ఇచ్చారని, ఆయన కుల



మతాలకు అతీతంగా శాంతి సందేశం ఇచ్చారని తెలియజేశారు. అనంతరం సిటీ ముస్లిం మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు సయ్యద్ ముజాహర్ పీర్ సాహెబ్, సయ్యాద్ ముజాహిర్ భాష ఖాద్రి, సయ్యాద్ జిలాని భాష ఖాద్రి, అబ్దుల్ రెహమాన్, నూర్ అహ్మద్ మీర్ షా ఖాద్రి సి దస్తగిరి సయ్యాద్, రహీం భాషా ఖాద్రి, సయ్యాద్ సర్ ధార్ సాహెబ్ జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు నూర్ అహ్మద్, సిటీ మైనార్టీ డిపార్ట్మెంట్, అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ డిసిసి కార్యదర్శులు రియాజుద్దీన్ ఎజాస్ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ యం ఖాద్రి, మైనార్టీ సెల్ వసిబాషా మొదలగు ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



# టిడిపి ఆధ్వర్యంలో నిరసన

- 2024 ఎన్నికల్లో వైయస్సార్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారు
- మండల పార్టీ అధ్యక్షులు ఎన్.పి. జయప్రకాష్



బంగారుపాలెం, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు చేయడం మానుకోవాలని బంగారుపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ పి జయ ప్రకాష్. పార్లమెంటు సభ్యులు 17శీ గోలపల్లి సర్పంచ్ సంఘం అధ్యక్షులు కోకో ప్రకాష్ నాయుడుఅన్నారు. 74 ఏళ్ల వయసు గల మాజీ ముఖ్యమంత్రికి నారా చంద్రబాబు నాయుడిని అక్రమ కేసులు పెట్టి వైఎస్ఆర్ ప్రభుత్వం ఆర్ఆర్ చేయడం న్యాయం కాదని అన్నారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి. 40 అయిదు సంవత్సరాలుగా ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం ఒకటై మాజీ ముఖ్యమంత్రిని చంద్రబాబును అరెస్ట్ చేయను న్యాయం కాదని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు. అలాగే త్వరలో రానున్న 24 ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పే కాలం దగ్గరపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జనార్దన్ గౌడు. జంబు వారి పల్లి మాజీ సర్పంచ్ కమలాద్ రెడ్డి.వంశి. మాజీ సింగల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు. మాజీ సింగల్ విండో అధ్యక్షులు నాగరాజు నాయుడు. తగ్గువారిపల్లి వైస్ సర్పంచి లోకానంద నాయుడు తెలుగు యువత రమేష్. మొగిలి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మంజు. జెసిపి శివ. రైతు నాయకుడు రాజన్న నాయుడు. మండల ప్రచార కార్యదర్శి జాకీర్. పూతలపట్టు తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమారి. రాధిక. దేవాని. 170 గొల్లపల్లి తెలుగుదేశం పార్టీ రమణ. వాసు నాయుడు. అను. రవి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు. (కవి.) చంద్రశేఖర్. రాజా. పలువురు తెలుగు పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు

# జీపీఎస్ రద్దు చేయాలి

- బిసివై పార్టీ కర్నూలు జిల్లా సమన్వయ వారధి కంది వరుణ్ కుమార్ యాదవ్



కర్నూలు, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సీపీఎస్ క్యాన్సిల్ చేసి ఓపిఎస్ అమలు చేస్తానని (పాత పెన్షన్ స్కీం పెన్షన్)ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉద్యోగస్తులందరినీ మోసం చేశారని కర్నూలు జిల్లా బిసివై పార్టీ సమన్వయ వారధి కంది వరుణ్ కుమార్ తెలిపారు .ఈ సందర్భంగా పార్టీ ఆఫీసులో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవినీతికి కేరాఫ్ అడ్రస్గా మారిందని మద్య నిషేధం, యువతకు ఉద్యోగాలు, ఇసుక దోపిడీ, భూకబ్జాలు, చెత్తపై పన్ను, గ్రానైట్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు అక్రమాలకు తెర తీశారని కోట్లాది రూపాయలను సంపాదించుకుంటున్నారని తెలిపారు. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కూడా కోట్లాది రూపాయల స్కాం చేశారు చేశారని ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా పార్టీ (భారత చైతన్య యోజన పార్టీ)అధినేత శ్రీ బోడె రామచంద్ర రామచంద్ర యాదవ్ గారు స్థాపించారని బీసీవై పార్టీ అధికారంలోకి రాగానేరద్దు చేసి అమలు చేస్తారని ఉపాధ్యాయులకు పని ఒత్తిడి తగ్గించి కేవలం బోధనలకు మాత్రమే వినియోగిస్తామని అంగన్వాడీలకు 20,000 ఆయాలకు 13,000 జీతం అదేవిధంగా అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్కి కనీస వేతనం 20,000 ఉండేలా చట్టం ప్రభుత్వ ఉద్యోగులకు ఉండే అన్ని పథకాలు వర్తింపు. అలాగే రాష్ట్రం లో2.64లక్షల మంది వాలంటీర్లకు కనీస జీతభత్యాలు 15 వేల రూపాయలు పెంపు చేయడం జరుగుతుందని కంది వరుణ్ కుమార్ యాదవ్ తెలిపారు.

## జీ తెలుగు అందిస్తోన్న సరికొత్త సీరియల్ సీతే రాముడి కట్నం

- అక్టోబర్ 02 నుంచి సోమవారం - శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 12:30 గంటలకు




తిరుపతి, సెప్టెంబర్ 28. మనం న్యూస్ : ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్ట్ లతో సాగే సీరియల్స్ ను అందిస్తున్న జీ తెలుగు మరో ఆసక్తికరమైన అంశంతో సాగే సీరియల్ను తన అభిమాన వీక్షకులకు అందించేందుకు సిద్ధమైంది. ఆసక్తికరమైన కథ, కథనంతో అత్తాకోడళ్ల మధ్య సాగే సరికొత్త సీరియల్ 'సీతే రాముడి కట్నం.' ఈ సీరియల్లో అత్తాకోడళ్ల మధ్యనున్న ప్రత్యేకమైన బంధాన్ని కొత్తకోణంలో చూపించనున్నారు. అనుకోకుండా ముడిపడే సీతారాముల బంధం, సహజమైన అందంతో ఆత్మసంతప్తికి ప్రాధాన్యమిచ్చే కోడలు, ఆకర్షించే బాహ్యసౌందర్యమే ప్రధానమైనదని భావించే అత్త మధ్య సాగే ఈ కథలోని మలుపులు సీరియల్ని మరింత ఆసక్తికరంగా మారుస్తాయి. ఈ సీరియల్ కథ నిరాడంబరత, నిష్కల్మషమైన మనసుతో నిజాయితీగా జీవించే సీత అనే సాధారణ అమ్మాయి చుట్టూ తిరుగుతుంది. సీత ఫ్యాషన్పై అభిరుచి, మంచి నైపుణ్యంగల టైలర్ కూడా. నిజాయితీపరుడైన రామ్ పోలీస్ కావాలని కలలు కంటూ తన తల్లి ఆదేశం మేరకు తమ కుటుంబపరమైన వ్యాపారాన్ని చూసుకుంటూ ఉంటాడు. మహాలక్ష్మికి ఎన్నో వ్యాపారాలుఉన్న కాస్మెటిక్ కంపెనీ అంటే చాలా ఇష్టం. అడానికే మొదటి ప్రాధాన్యం ఇచ్చే వ్యక్తి వహాలక్ష్మి (రామ్ తల్లి). తానెంతగానో ప్రేమించే తన కొడుకు భవిష్యత్తుపై కలలు కంటుంది. అందమైన అమ్మాయిని ఇచ్చి కొడుక్కి పెళ్లి చేయాలని ఆశపడుతుంది. అందంగాలేని దేన్నైనా ద్వేషించే మహాలక్ష్మి తనకు ఎంతమాత్రం నచ్చని సీతను కోడలుగా పొందుతుంది. మరి సీత తన అత్త మహాలక్ష్మిని ఎలా మెప్పిస్తుంది? అనేది తెలుసుకోవాలంటే జీ తెలుగులో ప్రసారం కానున్న 'సీతే రాముడి కట్నం' సీరియల్ తప్పకుండా చూడాల్సిందే.. ఈ సీరియల్లో సీతగా వైష్ణ వి. రామ్ సమీర్ నటిస్తున్నారు. మహాలక్ష్మిగా మంజుల పరిటాల నటించడం విశేషం. ఇక, సీత తండ్రి శివకష్ణ పాత్రలో ప్రముఖ నటుడు ఇంటూరి వాసు కనిపించనున్నారు. సీతే రాముడి కట్నం సీరియల్ ప్రారంభంతో మిగతా సీరియల్స్ ప్రసార సమయాల్లో స్వల్ప మార్పులు ఉంటాయి..

## చంద్రబాబు అవినీతి పాల్పడినట్టు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి

అమరావతి, సెప్టెంబర్ 28. మనం న్యూస్ : చంద్రబాబు అవినీతి పాల్పడినట్టు స్పష్టమైన ఆధారాలు ఉన్నా యన్నారు మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆధారాలతోనే సీఐడీ చంద్రబాను అరెస్ట్ చేసింద న్నారు. ఓటులకు కూడా పూర్తి వివరాలు సమర్పించడంతోనే బెయిల్కు అవకాశం లేకుండా పోతోందని, చంద్రబాబు హయాంలో జరిగిన. స్కాంలు ఒక్కోటి బయటకు వస్తున్నాయన్నారు. ఆయనకు 23 నెంబర్ కలిసి వస్తోందని, ఆ పార్టీకి చెందిన 23 మంది ఎమ్మెల్యేలను లాక్కున్నాడ న్నారు. గత ఎన్నికల్లో ఆయనకు 23 సీట్లు వచ్చాయని, జైలుకు వెళ్లిన తేదీ కూడా 23 అని ఆయన అన్నారు. చంద్రబాబు అరెస్టుపై టీడీపీ నేతల సైలెంట్గా ఉంటే వైసీపీ నుంచి జంప్ అయిన ఎమ్మెల్యేల హడావుడి ఎక్కువగా ఉందన్నారు. మునిగిపోయే పడవలో కూర్చున్న ఆ నేతలు ఎక్కువ రోజులు రాజకీయం చేయలేరని, నెల్లూరు జిల్లాలో ఒక నేత పెద్దమనిషి లాగా ముసుగేసుకుని తిరుగుతున్నార న్నారు. త్వరలో ఆయన కూడా లోపలికి వెళ్తారంటూ అనిల్ కుమార్ వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడే వారు వారి వయస్సుతో సంబంధం లేకుండా చట్టపరమైన పరిణామాలను ఎదుర్కొంటారని అనిల్ నొక్కి చెప్పారు. నేరం నేరమేనని, భవిష్యత్తులో చంద్రబాబు అదనపు కేసులు ఎదుర్కోవాల్సి రావచ్చని స్పష్టం చేశారు.



## జాషువా సాహిత్యం ఒక వజ్రాయుధం

- డాక్టర్ ఎం. హరి కిషన్



కర్నూలు, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : అసమానతలు రూపుమాపేందుకు జాషువా సాహిత్యం ఒక వజ్రాయుధంలి అని డాక్టర్ ఎం హరి కిషన్ అన్నారు .గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఎస్టీయూ భవన్లో పుల్లా రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హరికిషన్ నేటి సమాజంలో నెలకొన్న అసమానతలు తొలగించాలంటే దానికి జాషువా కవిత్వం ఒక వజ్రాయుధంగా ఉపయోగపడుతుందనీ, అందుకే జాషువా సాహిత్యానికి విస్తత ప్రచారం కల్పించడానికి ప్రతి ఒక్కరూ పూనుకోవాలని అన్నారు.. ప్రధాన వక్తగా హాజరైన జెవి.కష్ణయ్య మాట్లాడుతూ కాళిదాసు మేఘసందేశం తరహాలో గుర్రం జాషువా గబ్బిలం అనే మహాకావ్యం ద్వారా అంటరానితనాన్ని అస్పృశ్యతను తీవ్రంగా నిరసిస్తూ.. కుల మత రహిత సమాజం కోసం కలలు కన్నాడని అన్నాడు. మరియు కవులు రాణి లీల పెరికల రంగస్వామి మాట్లాడుతూ జాషువా కవి స్ఫూర్తితో. నేటి సమాజంలో నెలకొన్న సామాజిక రుగ్మతలను ఎండగడుతూ అభ్యుదయ కవులు రచనలు సాగించాలని అన్నారు. కవులు ప్రమోద్, మునిస్వామి, రేవుల శ్రీనివాసులు తదితరులు తమ కవితలు వినిపించారు. ఈ సందర్భంగా కవులకు పుస్తకాలను బహుమతులుగా అందించారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర నాగరాజు తదితరులు పాల్గొన్నారు. జాషువా చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించారు.

## ముగిసిన బండలాగుడు పోటీలు



క్రిష్ణగిరి, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : క్రిష్ణగిరి మండల పరిధిలోనీ పుట్లూరు గ్రామంలో గత నాలుగురోజులగా జరుగుతున్న పుట్లూరు మారెమ్మ జాతరను పురస్కరించుకొని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామ బల బసవన్న బండలాగుడు పోటీలు నిర్వహించారు. చివరి రోజు గురువారం బండలాగుడు పోటీలుముగిశాయి. జాతర సందర్భంగా గ్రామంలో రంగుల రంగుల హరివిల్లుతో విరజిల్లుతున్న మారెమ్మ జాతర వచ్చిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జాతరలో ఎలాంటి అవంచనియా సంఘటనలుజరగకుండా ఎస్ఐ ఆర్. సురేష్ తమ పోలీస్ బందోబస్తు మధ్యన ప్రశాంతంగా జాతర ముగిసిందనీ గ్రామ పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లక్ష్మీకాంతరెడ్డి,బోగోలు పుల్లారెడ్డి, ఉప్పరి రాముడు, బోయ నాగరాజు, ఉప్పరి శ్రీరాములు, బోయ పెద్ద మధు, వడ్డే రామాంజనేయులు, పుట్లూరు మాజీ సర్పంచ్ ఉప్పరి పుల్లన్న, బోయ రామాంజనేయులు, బింగిదొడ్డి ప్రకాష్ ఎలక్ట్రిషన్, పుట్లూరుపూజారి అనంతయ్య, పి. గోవిందు, గ్రామప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## జూపాడుబంగ్లా దిన్నదేవరపాడుల్లో రగ్బీ కోచింగ్ క్యాంపులు



కర్నూలు, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : జిల్లా రఘువీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూపాడుబంగ్లా ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్, గిన్నదేవరపాడు ఏపీఎస్డబ్ల్యూఆర్ పాఠశాలల్లో అందరికీ బాల బాలికలకు కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు గుడిపల్లి సురేందర్ తెలిపారు. 12 మంది బాలికలు వివిధ ప్రాంతాలకు చెందిన వారు కోచింగ్ క్యాంప్లో పాల్గొన్నారు. వీరికి రహమతుల్లా, సురేందర్, వంశీనాథ్, నాగ శ్రీనివాసులుకోచ్లుగా వ్యవహరిస్తున్నారన్నారు.

## వేద పండితునికి సన్మానం



మహానంది, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : మహానంది పుణ్యక్షేత్రంలో విధులు నిర్వహిస్తున్న వేదపండితులు శాంతారాం బట్ కు ఘన సత్కారం చేశారు. గురువారం ణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం.కాణిపాకంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగిన వేదసభలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రముఖ వేదపండితుల సత్కారంలో మహానంది దేవస్థానం సామవేద పండితులు శాంతారాం భట్ గారు పాల్గొన్నారు. వారిని కాణిపాకం దేవస్థానం కార్యనిర్వహణాధికారి మరియు చైర్మన్లు ఘనంగా సత్కరించి ఆశీస్సులు అందించారు.

## చేతికి సంకెళ్లతో నిరసన

- తిరుపతి టిడిపి నాయకులు



తిరుపతి, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా తిరుపతి టీడీపీ నాయకులు చేతికి సంకెళ్లు వేసుకొని తమ నిరసనను ప్రదర్శించారు. గురువారం స్థానిక మున్సిపల్ ఆఫీస్ వద్ద తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయు డు అరెస్టుకు నిరసనగా టిడిపి నాయకులు చేపట్టిన మేము సైతం నిరసన దీక్ష శిబిరంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణ మ్మతో మాజీ ఎంపీ లక్ష్మి, సాధి కార కమిటీ సభ్యులు జగన్నాథం స్థానిక నాయకులు చేతికి సంకెళ్లు వేసుకొని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసనను తెలియజేశారు.

## 3లక్షల మంది పిల్లల ఆచూకీ లేదు

- ఏమాత్రం చలనం లేని ప్రజలు మీడియా ప్రభుత్వం



తిరుపతి, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : 3 లక్షల కుటుంబాలలోని పిల్లలు గురించి ఆలోచించకుండా ఒక్క రాజకీయ నాయకుడి గురించి తపిస్తున్నారే అని ఏమాత్రం చలనం లేని ప్రజలు మీడియా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని కిరణ్ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతూ మనం మనుషుల మేనా రాష్ట్రం గురించి ఏమైనా ఆలోచన ఉందా. నేటి పిల్లలు రేపటి భవిష్యత్ అంటారు. అలాంటిది ఒక్క రాష్ట్రంలో 63 వేల మంది చనిపోయి 2 లక్షల 29వేల మంది ఆచూకీ లేదు అయినా ప్రజల నుండి మీడియా నుండి ప్రభుత్వం నుండి స్పందన లేదు. ఎంత దౌర్భాగ్యంగా బతుకుతున్నాము మనము అని అన్ని సంఘాల వారు, మేధావులు, ప్రజలు, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించాలని కిరణ్ కుమార్ ఆవేదనతో తెలిపారు.

## జంబుగూడెం రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



బుచ్చినాయుడు కండ్రిగ, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : శ్రీకాళహస్తి రహదారి నుంచి జంబు గోళం గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఆదిమూలం భూమి పూజ చేశారు. డెబ్బై ఐదు లక్షల రూపాయలతో కేటి రోడ్ నుండి జంబూ గోళం గ్రామానికి తారు రోడ్డు మంజూరు కాగా వైసీపీ మండల కన్వీనర్ ఆరణి విద్యానాదరెడ్డి అధ్యర్యం లో ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో బి.యన్. కండ్రిగ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉగ్గు మూడి గురునాధం (సంధ్య), ఎంపీపీ సుబ్బలక్ష్మి ఎంపీటీసీలు బి. పుట్టయ్య యన్. రవి సురుటుపల్లిఆలయ బోర్డ్ సభ్యులు అంబటి అజయ రెడ్డి, గోపాలరెడ్డి. భాస్కరరెడ్డి సర్పంచులు వెంకటేశు హరి రాజా గురప్ప నాయుడు సహదేవనాయుడు సురేష్ సంజీవయ్య ఇమామ్ బాషా పాల్గొన్నారు.

## నిత్య అన్నదానానికి రూ.లక్ష 116లు విరాళం



కాణిపాకం, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : శ్రీ స్వామివారి నిత్య అన్నదానానికి విరాళం 1,00,116/- రూపాయలు, దాత - శ్రీ సాయి విగ్నేష్, తిమ్మేజిపల్లి బంగారుపాల్యం మండ లం, వీరికి దర్శనం ఏర్పాటు చేసి స్వామివారి తీర్థ ప్రసాదలను అందజేసిన సూపరెంట్ కోదండపని, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, తదితరులు ఉన్నారు.

# నేటి యువత మహమ్మద్ ప్రవక్త అడుగుజాడల్లో నడిచి ముందుకు సాగాలి

- కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్



కర్నూలు, సెప్టెంబర్ 28 , మనం న్యూస్ : సమాజంలోని యువత మహమ్మద్ ప్రవక్త అడుగుజాడల్లో నడిచి ముందుకు సాగాలని కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ యువతకు పిలుపునిచ్చారు. గురువారం రాజ్ విహార్ సర్కిల్ లో ఘనంగా నిర్వహించిన ఈద్-మిలాద్-ఉన్-నబీ వేడుకలలో కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన, జిల్లా ఎస్పీ జి.కష్ణ కాంత్ పాల్గొన్నారు కార్యక్రమానికి కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్, నగర మేయర్ బి.వై.రామయ్య, కర్నూల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ విజయ మనోహరి, మాజీ ఎంపీ బుట్టా రేణుక, మాజీ ఎమ్మెల్యే ఎస్వి మోహన్ రెడ్డి, ముస్లిం మత పెద్దలు, హాజరైనారు. కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా జరుపుకుంటున్న ఈద్-మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు ముస్లిం సోదరులకు తెలియజేశారు. నేటి యువత మహమ్మద్ ప్రవక్త అడుగుజాడల్లో నడిచి వారి భవిష్యత్తును మంచిగా తీర్చిదిద్దుకోవాలన్నారు. భారతదేశంలో ముస్లింల జనాభా దాదాపు 18 శాతం ఉన్నారని వీరిలో చదువుకున్న వారు 68 శాతం మాత్రమే ఉన్నారని, ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ, రాజకీయపరంగాను, చాలా తక్కువ శాతమే ఉన్నారని వీటన్నిటిని సాధించాలంటే విద్య చాలా అవసరం అన్నారు అందుకొరకే మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యారంగానికి, వైద్య రంగానికి పెద్దపీట వేశారన్నారు. ప్రతి ముస్లిం సోదరులు వారి పిల్లలను బాగా చదివించుకోవాలని పిల్లలకు ఆస్తులు ఇస్తే ఉండకపోవచ్చునేమో కానీ విద్యను అందిస్తే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. ప్రతి పేదవానికి విద్య- వైద్యం అందించాలనే ఉద్దేశంతో మన ముఖ్యమంత్రివర్యులు అనేక రకాల పథకాలను ప్రవేశపెట్టారన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సజన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ఇచ్చిన సందేశం ప్రేమ గురించి, చదువు గురించి, ఆడవాళ్లను గౌరవించడం గురించి, ప్రతి ఒక్కటి కూడా దాని స్ఫూర్తిగా అందరూ కూడా వారు చెప్పినట్టు పాటించడమే వారికి ఇస్తున్న నిజమైన నివాళులు అన్నారు. వారు ఇచ్చిన సందేశం ప్రేమ శాంతి నీ అంతే పవిత్రంగా ముందు తరాల వారికి అందించడం మన బాధ్యత అని అందరూ గుర్తు చేసుకోవాలన్నారు. చాలామంది అంటుంటారు అందరం కలిసి ఉండాలి సౌభ్రాతత్వం, మత సామరస్యం, ఉండాలి అంటారు, అది మన కర్నూలు నగరంలోనే విజయవంతం చేసాం అని చెప్పడానికి మనం ఎంతో గర్విం చాలి అనీ ఈ రెండు మూడు రోజుల్లోనే ఒకరికి ఒకరు ప్రేమించు కుంటూ అందరూ సహకరిస్తూ గణేష్ ఉత్సవాలను జరుపుకున్నాం నగరం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. కొంతమంది ముస్లిం సోదరులు ఈద్గా గురించి, వక్ఫ్ బోర్డు ఆస్తులగురించి నా దృష్టికి తేవడం జరిగింది వీటిని కాపాడడంలో మా వంతుగా కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ మాట్లాడుతూ భారతదేశం అంటే భిన్నత్వంలో ఏకత్వం మన కర్నూలు జిల్లాలో ఎన్నో పండుగలు జరుపుకుంటున్నాం మొనటి దినాన గణేష్ ఉత్సవాలను అందరి ముస్లింలు, క్రిస్టియన్ల సహకారంతో విజయవంతంచేసుకున్నాం. ఏ కార్యక్రమమైనా సజావుగా సాగాలంటే మనందరం అన్నద మ్ముల వలె ముందుకు సాగాలన్నారు. అన్నద మ్ముల మధ్యన మధ్యవర్తి రాకుండా ఉండేలా ఎలాంటి దుష్టశక్తులను మధ్యకు రానివ్వకూడదన్నారు మునుముందు కూడా అన్ని కులాల వాళ్ళు సహకరిస్తూ ప్రతి పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. కర్నూల్ శాసనసభ్యులు హాఫీజ్ఖాన్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ఇచ్చిన సందేశాన్ని మన ముస్లిం సోదరులందరూ తూచా తప్పకుండా పాటిస్తూ వారు ఇచ్చిన సందేశాన్ని ముందు తరాల వారికి అందజేయాలని అన్నారు. కర్నూలు పట్టణంలో వక్ఫ్ బోర్డుల ఆస్తులను కొంతమంది ఆక్రమించుకుంటున్నారని వీటిని గురించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ని కోరారు. మహమ్మద్ ప్రవక్త చేసిన పనులను గురించి ముస్లిం సోదరులకు వివరించారు. నగర మేయర్ బివైరామయ్య మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదిన శుభాకాంక్షలు కర్నూల్ ముస్లిం సోదరులకు తెలియజేస్తున్నాం అన్నారు. ముస్లిం సోదరుల జ



నాభా హైదరాబాద్ అనంతరం కర్నూలులో ఎక్కు వగా ఉన్నారన్నారు. మన కర్నూలు అందరం శాంతి సోదరా భవనలో కలిసి మెలిసి తిరుగుతున్నామన్నారు. మొన్నటి వరకు వర్షాలు లేనందున మన కర్నూల్ లోని ముస్లిం సోదరులు కూడా దర్గాలకు వెళ్లి ప్రార్థన చేయడం వల్ల వర్షాలు కురిసినందున కాలువ ద్వారా నీటిని వినాయక నిమజ్జనానికి వినియోగించుకున్నామన్నారు. మన గౌరవ ముఖ్యమంత్రి కూడా దర్గాలకు వెళ్ళినప్పుడు రాష్ట్ర అభివద్ధిని గురించి ప్రార్థన చేయాలని చెప్తూ ఉంటారు రాష్ట్రం బాగుంటే అందరం బాగుంటారనేది మన గౌరవ ముఖ్యమంత్రి కాశయ్యమన్నారు. కర్నూల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ విజయ మనోహరి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ఆనాడే చె ప్పిన విధంగా మహిళలను గౌరవించాలని ప్రతి ఒక్కరూ చదువుకోవాల ని చెప్పిన విదంగానే ఈరోజు కూడా మన సమాజంలో మహిళలను గౌరవించుకుంటున్నాం మన కర్నూలు మత సామరస్యం నకు గొప్పదని చెప్పుకోవచ్చు వినాయక చవితి, బక్రీదు, క్యాండిలైట్స్ లాంటి పండుగ లు అందరం కలిసి జరుపుకుంటున్న మునుముందు కూడా ఇలాగానే జరుపుకోవాలని కోరుకుంటున్నాను అన్నారు. హాజరైన ముస్లిం మత గు రువులు మహమ్మద్ ప్రవక్త యొక్క ఆశయాలను గురించి వారి జీవిత విషయాలను గురించి హాజరైన ముస్లింలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి,ముస్లిం మత పెద్దలు సెంట్రల్ మిలాడ్ కమిటీ, కమిటీ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు



మహానంది, సెప్టెంబర్ 28, మనంన్యూస్ : ఈనెల 30 నుండి రాష్ట్రస్థాయి క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా విభాగపు సెక్రటరీ బాబు గురువారం తెలిపారు.రాష్ట్రంలోని 13 జిల్లాల నుండి 260 మంది పుట్ బాల్,బ్యాట్ మెంటన్ క్రీడాకారులకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానంద రెడ్డి, శ్రీశైల నియోజకవర్గపు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, నియోజకవర్గపు సమన్వయ కర్త భువనేశ్వర్ రెడ్డి లు ముఖ్య అతిధిలుగా హాజరవుతారని తెలిపారు.అలాగే జిల్లా ప్రసిడెంట్లు, సెలక్షన్ కమిటీ మెంబర్స్ వస్తున్నట్లు తెలిపారు.

## డైవర్షన్ పాలిటిక్స్లో భాగమే చంద్రబాబు అరెస్ట్

- తెదేపా నేత టి.జి భరత్



కర్నూలు, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం డైవర్షన్ పాలిటిక్స్లో భాగమని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. గురువారం నగరంలోని ధర్నాచౌక్ లో జరిగిన రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును అరెస్టు చేశారన్నారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని.. వాటన్నింటి నుండి ప్రజల దృష్టి మరల్చేందుకే చంద్రబాబును అరెస్టు చేసినట్లు తెలుస్తోందన్నారు. ప్రజలందరూ రాష్ట్రంలో ఏంజరుగుతుందో ఆలోచించాలన్నారు. ఇప్పుడు బయటకు వచ్చి తెలుగుదేశం పార్టీకి సంఘీభావం తెలిపేందుకు కూడా ప్రజలు భయపడుతున్నారన్నారు. అలాంటి వాతావరణం మన రాష్ట్రంలో ఉందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలు సరైన విధంగా స్పందించాలని పిలుపునిచ్చారు. చంద్రబాబును అరెస్టు చేస్తే పక్క రాష్ట్రాలతో పాటు, ఇతర దేశాల్లో కూడా ఆందోళనలు జరుగుతున్నాయంటే చంద్రబాబు నిజాయితీ తెలుసుకోవచ్చన్నారు. చంద్రబాబు నాయుడు విజనరీ లీడర్ అయినందుకే ప్రజల నుండి మద్దతు లభిస్తోందన్నారు. రాష్ట్రం అభివృద్ధి కావాలంటే భవిష్యత్తులో చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ముందుగా ప్రజలంతా తమ ఓట్లు ఉన్నాయో లేదో చెక్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, నేతలు వినోద్ చౌదరీ, రాజ్ కుమార్, రామాంజనేయులు, చంద్రమోహన్, మోహన్, శ్రీధర్, ఏసు, రాజ్యలక్ష్మి, శేఖర్, పాల్గొన్నారు.





- అరచేతిలో ప్రసాదం
- భక్తుల్లో..అసంతృప్తి

## దొన్నెలకిక...సెలవ్..!!

మహానంది, సెప్టెంబర్ 28, మనంన్యూస్ : ఆలయాల్లో ఉచిత ప్రసాదం లభించిందంటే ఆ భక్తుడి ఆనందమే వేరు.స్వామి కారుణించాడు కాబట్టే ప్రసాదం లభించిందని ఆనందిస్తారు. మరి చేతికందిన ప్రసాదం ఆరగించలేక పోతే ఏదో తెలియని గిలి. చిన్న చిన్న ఆలయాలలో తోచిన రీతిలో భక్తులకు ఉచిత ప్రసాదం పంపిణీ చేస్తుంటారు. అదేరితిలో మహానంది దేవస్థానంలో ప్రతి రోజు ఉదయం ఉచిత ప్రసాదాన్ని భక్తులకు పరిచారకులు పంపిణీ చేయడం జరుగుతుంది. ప్రారంభంలో ఉచిత ప్రసాదా న్ని దోన్నేలలో అందించేవారు. గత కొంత కాలంగా దోన్నేలకు సెలవు ప్రకటించినట్లుంది. భక్తులకు అరచేతిలో ప్రసాదం పెట్టి పంపిస్తున్నారు. బియ్యం పాయసం, పొంగలి, పులిరా వంటి ప్రసాదాలు వేడిగా ఉండటంతో బక్తులు ప్రసాదం స్వీకరించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేడి వేడిగా ఉండటంతో ప్రసాదం చేతులు కాళీ బొబ్బలెక్కుతున్నాయి. చిన్న పిల్లలు చేతులు కాలడంతో ప్రసాదాన్ని కిందపడేస్తున్నారు. వందల రూపాయలు టికెట్టు కొని స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల పట్ల ఇంత చిన్నచూపా అని కొందరు భక్తులు దేవస్థానం అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.మహానంది పుణ్యక్షేత్రం అనగానే ఎవరికైనా గుర్తుకు వచ్చేది పచ్చని అరటి తోటలు. ఇక్కడ పండే అరటి చెట్ల నుండి అరిటాకులు తీసుకువచ్చి ప్రసాదం పంపిణీ చేయవచ్చు. కానీ అధికారులకు భక్తులంటే ఎంత సులకన బావమో అర్థం అవుతుంది.ఎక్కడైనా ఆలయాలలో ప్రసాదాన్ని దొన్నెలలో, ఇస్తరలో పంపిణీ చేస్తుంటారు. కానీ అలా పంపిణీ చేయబడం విరుద్ధమని మహానంది దేవస్థానం అధికారులు చెప్పుకు రావడం విడ్డురంగా ఉంది. గతంలో ఇదే దేవస్థానంలో దొన్నెలలో ప్రసాదాలను అందించేవారు. మరి అప్పుడు విరుద్ధమని తెలియదా?.వీటిని తీసుకురావటానికి దాతలు కావలెనేమో మరి. ఎందుకంటే దోన్నేలను కొనుగోలు చేయాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని కాబట్టి ప్లేజ్ దాతలు సహకరించగలరు.

# కర్నూలు జిల్లా స్థాయి షూటింగ్ బాల్ పోటీలు

- బహుమతులు ప్రధానం చేసిన డాక్టర్ శ్రీధర్ రెడ్డి
- బాలుర విజేత ఆదర్శ విద్యా మందిర్
- బాలికల విజేత గురుకుల పాఠశాల



కర్నూలు స్పోర్ట్స్, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : బి.క్యాంపులోని సిల్వర్ జూబ్లీ కళాశాల క్రీడా మైదానంలో గురువారం నిర్వహించిన కర్నూలు జిల్లా స్థాయి అంతర్ పాఠశాలల సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది డాక్టర్ శ్రీధర్ రెడ్డి హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని అనంతరం వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ షూటింగ్ బాల్ క్రీడ అభివద్ధికి తోడ్పడతానని ముందు ముందు జరగబోయే పోటీలకు తాను ఆర్థిక సహకారం అందిస్తానని తెలియజేశారు నిత్యం క్రీడలు సాధనం చేయడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యం వంతులుగా ఉంటారని తెలిపారు అనంతరం పోటీలలో గెలుపొందిన క్రీడా జట్లకు బహుమతులు అందజేశారు. బాలుర విభాగంలో విజేతగా ఆదర్శ విద్యా మందిర్ (కర్నూలు), ద్వితీయ స్థానంలో సాంఘిక సంక్షేమ పాఠశాల (బెలగల్) తతీయ విజేతగా బాలభారతి స్కూల్ (ఓర్వకల్) బాలికల విభాగంలో విజేతగా గురుకుల పాఠశాల (కంబాలపాడు) ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల (ఎమ్మిగనూరు) సాంఘిక సంక్షేమ పాఠశాల (దిన్నే దేవరపాడు) జట్లు సాధించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు, జిల్లా షూటింగ్ బాల్ కార్యదర్శి నాగరాజ్, బాస్కెట్ బాల్ అసోసియేషన్ ప్రతినిధి దాదాభాష, ముస్తహీర్, జంప్ రోప్ కార్యదర్శి ఏసేపు, వ్యాయామ ఉపాధ్యాయులు సుభాన్ బాషా, కిరణ్ కుమార్, మహేష్, రాఘవేంద్ర, రాజేశ్వరి, మల్లికార్జున, చిట్టి బాయ్, రమ్య, నాగేశ్వరి, రాజేశ్వరి, కళావతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు నగరంలో భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేయాలి

- యువతకు ఆదర్శం భగత్ సింగ్
- ఏ ఐ ఎస్ ఏ రాష్ట్ర కార్యదర్శి ఏ.నాగరాజు



కర్నూలు సెప్టెంబర్ 28, మనం న్యూస్ : దేశ స్వాతంత్ర సమరయోధుడు యువతకు ఆదర్శప్రాయుడైన భగత్ సింగ్ యొక్క విగ్రహాన్ని కర్నూల్ నగరంలో ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఏ.నాగరాజు రాష్ట్ర ప్రభుత్వం ను కోరారు. కర్నూలు నగరంలోని బి క్యాంప్ నందు షాహిద్ భగత్ సింగ్ 116వ జయంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ షాహిద్ భగత్ సింగ్ 23 సంవత్సరాల వయసులోనే దేశం కోసం స్వతంత్ర పోరాటంలో పాల్గొని తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఉరికంభం ఎక్కిన మహనీయుడని కొనియాడారు. జిల్లాలో ఎంతోమంది మహనీయుల విగ్రహాల ఏర్పాటు చేసిన ప్రభుత్వం విద్యార్థులకు ఆదర్శప్రాయుడైనటువంటి భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. కర్నూలు జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ స్పందించి కర్నూల్ నగరంలో భగత్ సింగ్ యొక్క విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.అదేవిధంగా భగత్ సింగ్ యొక్క జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో పొందపరిచి విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల యొక్క సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులందరూ పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఐస నగర కార్యదర్శి పెద్దయ్య నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయ స్ఫూర్తితో విద్యార్థి,యువత ఉద్యమించాలి

- పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు
- 116వ జయంతి సందర్భంగా భగత్ సింగ్ కు నివాళులర్పించిన పి.డి.ఎస్.యు నాయకులు



కర్నూలు సెప్టెంబర్ 28, మనం న్యూస్ : భగత్ ఆశయ స్ఫూర్తి, త్యాగ నిరతి నేటి విద్యార్థి,యువతకు ఆదర్శప్రాయ మని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు పిలుపునిచ్చారు. గురువారం కర్నూల్ నగరం స్థానిక గోకరి భవన్ నందు భగత్ సింగ్ 116వ జయంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన మహేంద్ర బాబు మాట్లాడుతూ బ్రిటీష్ వారిపై పోరాడి చిన్న వయస్సులోనే ఉరికంభమేక్కిన భగత్ సింగ్ త్యాగం అజరామరమైనదని కొనియాడారు. భగత్ సింగ్ స్ఫూర్తితో యువత మోడీ కార్పొరేట్ అనుకూల విధానాలపై ఉద్యమించాలని కోరారు. నూతన విద్యా విధానం పేరుతో మోడీ ప్రభుత్వం మత విద్వేషాలను విద్యలోకి తీసుకొస్తుందన్నారు.మోడీ ప్రభుత్వాన్ని ఎదిరించలేని జగన్ ప్రభుత్వం ఏపీలో సంస్కరణల పేరిట విద్యా రంగాన్ని పూర్తిగా ధ్వంసం చేస్తున్నదని విమర్శించారు. ఉద్యోగాలు లేక యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థి,యువత ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యూ నాయకులు భరత్, రవి, బీరప్ప, గంగాధర్, బసవరాజు, మల్లి తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి భగత్ సింగ్

- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సర్దార్ భగత్ సింగ్ 116వ జయంతి వేడుకలు



హోళగుంద,సెప్టెంబరు 28, మనం న్యూస్:హోళగుంద కేంద్రం తేరు బజార్ నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సర్దార్ భగత్ సింగ్ 116వ జయంతి వేడుకలు సందర్భంగా సర్దార్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరంగ, మండల కార్యదర్శి సతీష్ కుమార్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు ఎందరో మహానుభావులు తమ జీవితాలను త్యజించారు.ప్రాణాలను సైతం అర్పించారు. వీరిలో ఎప్పటికీ గుర్తుండిపోయే మహనీయులలో భగత్ సింగ్.ఆయన పేరు వింటే యువత, భారతీయుల రక్తం గర్వంతో ఉప్పొంగుతుంది.ఆయన ఆశయాలు, ఆలోచనలు, ఆవేశం ఎంతో మంది యువతలో స్ఫూర్తి నింపింది.గొప్ప విప్లవకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా చరిత్రలో నిలిచిపోయే వీరుడు మన భగత్ సింగ్ 23 ఏళ్ల వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడి తన ప్రాణాలను అర్పించిన ధైర్యశీలి భగత్ సింగ్. చిరునవ్వుతోనే మత్యువును కౌగిలించుకుని, దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారనీ అమరుడైన భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలు చేయాలని మన దేశ రాష్ట్ర భవిష్యత్తు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు కాకి గాదిలింగ ఏఐఎస్ఎఫ్ మండల ఉపాఅధ్యక్షులు సహాయ కార్యదర్శులు రాజేష్ మల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## 4న జానపద గురువుల ఆత్మీయ సమ్మేళనం



మహానంది, సెప్టెంబర్ 28, మనంన్యూస్ : నంద్యాల జిల్లా మహానంది పుణ్యక్షేత్రంలో వచ్చే నెల 4నజానపద గురువుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నల్లగాట్ల వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. మహానంది లోని తిరుమల తిరుపతి కళ్యాణ మండపంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమయ్య కళాక్షేత్రం పీఠాదిపతి శ్రీ శ్రీ విజయ శంకర స్వామిజీ హాజరవుతున్నట్లు తెలిపారు. నంద్యాల జిల్లాలోని చెక్క భజన, తాళం భజన, కోలాటం, మొదలగు జానపద కళాకారుల గురువులు పాల్గొనాలని కోరారు. ఆయన వెంట గురువులు చాకలి వెంకటేశ్వర్లు, రత్నాలు, బుజ్జయ్య, కాశన్నలు వున్నారు.

## విష జ్వరాల బారిన ప్రజలు

- ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి
- సీపీఐ నేతల డిమాండ్



జూపాడుబంగ్లా సెప్టెంబర్ 28, (మనం న్యూస్) : జూపాడు బంగ్లా మండలంలోని అన్ని గ్రామల్లో ప్రజలు తీవ్ర విషజ్వరాలు టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా బారిన పడి అనేకమంది అనారోగ్యాలకు గురవుతున్నారని తక్షణమే ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి పంచాయతీ అధికారులు పరిశుద్య లోపం లేకుండా గ్రామాల్లో చూడాలని ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా అధికారులు అదుపు చేయాలని సిపిఐ జిల్లా నాయకులు ఎం రమేష్ బాబు డిమాండ్ చేశారు.. గురువారం స్థానిక మండల కేంద్రంలోని భాస్కరపురం గ్రామంలో వారు మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో మండల అభివద్ధి అధికారుల నిర్లక్ష్యం వల్ల పారిశుధ్య లోపం విపరీతంగా పెరిగిపోయిందని ఎక్కడ చూసినా బురదమయంతో దోమల బారిన పడి ప్రజలు అనారోగ్యాలతో ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు.. మరోపక్క వైదాధికారుల పర్యవేక్షణ లోపం ఉందని ఎక్కడ కూడా బ్లడ్ టెస్ట్లో కానీ ముందు జాగ్రత్త చర్యలు గాని తీసుకోవడం లేదని, కనీసం పంచాయితీలో ఉన్న పారిశుద్ధ కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం వల్లే ఈరోజు ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని వారన్నారు.. పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి వేలాది రూపాయలు నష్టపోతున్నారన్నారు. ఇప్పటికే అనేక మందికి తీవ్ర అశ్వస్థ తో మంచాలకే పరిమిత మై ఉన్నారని తక్షణమే ప్రతి గ్రామంలో వైద్య అధికారులు పర్యవేక్షించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి విశ జ్వరాలు అరికట్టాలని వారు కోరారు. పంచాయతీ అధికారులు వైద్య అధికారులు తీవ్రనిర్లక్ష్యం వల్ల ప్రజల ఇబ్బందులు గురవుతున్నారని, కార్యాలయాలకు పరిమితమై ప్రజలను పట్టించుకోవడంలేదని అటువంటి అధికారులపై తక్షణమే జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆయా వైద్యశాల, ఎంపీడీవో కార్యాలయల దగ్గర ధర్నాలకు పునుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నాగేశ్వరరావు, శేఖర్, రవి, పుల్లయ్య, శివ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# హరిత విప్లవ పితామహుడు..

# కన్నుమూత

## స్వామినాథన్ వ్యవసాయంలో చేసిన అద్భుతం ఇదీ..





**కోట్ల మంది ప్రాణాలు కాపాడారు..!**

**భారత హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో గురువారం (సెప్టెంబరు 28) ఉదయం 11 గంటల ప్రాంతంలో తన నివాసంలో తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుటుంబ సన్నిహిత వర్గాలు వెల్లడించాయి.**

అవి స్వాతంత్ర్యం వచ్చిన రోజులు. దేశంలో ఆహార కొరత ఉంది. ఆకలితో కోట్ల మంది చనిపోతున్నారు. విదేశాల నుంచి ఆహార ధాన్యాలు తెచ్చుకోవాలంటే దేశం దగ్గర డబ్బులు లేవు.. దేశంలో కావాల్సినంత భూమి.. రైతుల్లో సత్తా ఉంది.. కాకపోతే మార్గ నిర్దేశం లేదు. ఇలాంటి సమయంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు అవసరం అని భావించారు స్వామినాథన్. అప్పటికే వ్యవసాయ రంగంపై విదేశాల్లోనూ పరిశోధనలు చేసిన అనుభవం ఉండటంతో.. అప్పటి కేంద్ర ప్రభుత్వాలు స్వామినాథన్‌కు బాధ్యతలు అప్పగించాయి. దేశంలో ఆకలి చావులు ఉండకూడదు అంటే వెంటనే తక్కువ సమయంలో.. తక్కువ విస్తీర్ణంలో.. ఎక్కువ పంటలు పండే విత్తనాలు కావాలని భావించారు. ఈ క్రమంలోనే మొదటగా నాలుగు ఆహార పంటలపై దృష్టి పెట్టారు. వరి, గోధుమ, ఆలు గడ్డ, జనుము పంటల సాగును ప్రోత్సహించారు. ఎక్కువ పంట దిగుబడి ద్వారా రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా కొత్త విత్తనాలను తయారు చేశారు. దీని వల్ల ఐదేళ్లలోనే అంటే 1957 నుంచి 1965వ సంవత్సరం నాటికి.. అంటే ఏడేళ్లలోనే భారతదేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ప్రతి ఒక్కరికీ బియ్యం, గోధుమలతోపాటు కనీస కూరగాయ అయిన ఆలు గడ్డలు అందుబాటులోకి వచ్చాయి. తద్వారా ఆకలి చావులు తగ్గాయి.

ఏదో ఒక పంట అని కాకుండా.. జనం బతకటానికి కావాల్సిన కనీస ఆహార పంటల్లో వరి, గోధుమ, ఆలు గడ్డలో ఆయన చేసిన ప్రయోగాలు విజయవంతం అయ్యాయి. అప్పటి వరకు ఆరు నెలలుగా ఉన్న వరి పంట.. స్వామినాథన్ ప్రయోగాలతో 90 రోజులకు తగ్గింది. దీంతో రెండు పంటల వైపు రైతులు మళ్లారు. దిగుబడులు పెరిగాయి.. అందరికీ ఆహారం అందుబాటులోకి వచ్చింది. ఎండ, వానలకు తట్టుకుని నిలబడే సరికొత్త వంగడాలను సృష్టించారు. అదే విధంగా తక్కువ నీళ్లు ఉన్నా.. పంట దిగుబడికి ఢోకా లేని గోధుమ వంగడాలపై విస్తృతమైన ప్రయోగాలు చేశారు. ఎకరా భూమిలో 30, 40 బస్తాల ధాన్యం వచ్చే వంగడాల సృష్టికి సైతం ఆద్యుడు స్వామినాథన్.

ఆ తర్వాత ఈ ప్రయోగాలను అక్కడితో నిలిపివేయకుండా.. మిగతా అన్ని పంటలకు విస్తరించారు. తద్వారా అప్పటి వరకు ప్రపంచ దేశాల్లో మన వ్యవసాయ రంగంపై ఉన్న చులకన భావన పోయింది. అప్పట్లో స్వామినాథన్ ఆలోచనే.. ఇప్పటికీ దేశం ఆచరిస్తుంది.. ఆచరణలో పెడుతుంది అంటే.. స్వామినాథన్ ముందు చూపు.. దార్శనికత, వ్యవసాయంపై.. రైతులపై ఆయనకు ఉన్న మక్కువను తెలియజేస్తుంది. భారత రత్న తప్పితే.. మిగతా అన్ని పురస్కారాలు ఆయనకు దక్కాయి.



### ఆ ఆకలి చావులను చూసి..

చెన్నై, సెప్టెంబర్ 28 :

స్వామినాథన్ 1925 ఆగస్టు 7న అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీలోని కుంభకోణంలో జన్మించారు. ఆయన తండ్రి ఎంకే సాంబశివన్ సర్జన్. మెట్రిక్యులేషన్ పూర్తయిన తర్వాత స్వామినాథన్ కూడా తండ్రి బాటలోనే మెడికల్ స్కూల్లో చేరారు. కానీ, 1943లో బెంగాల్ కరవును కళ్లారా చూసిన ఆయన చలించిపోయారు. దేశాన్ని ఆకలి నుంచి కాపాడాలన్న లక్ష్యంతో వైద్య రంగం నుంచి తన మనసు మార్చుకుని వ్యవసాయ పరిశోధనల వైపు అడుగువేశారు. త్రివేండ్రంలోని మహారాజా కాలేజీలో జువాలజీ నుంచి యూజీ డిగ్రీ పట్టా పొందిన ఆయన.. ఆ తర్వాత మద్రాసు అగ్రికల్చరల్ కాలేజీలో చేరారు. అగ్రికల్చరల్ సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. ఆ తర్వాత ఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐఏఆర్ఐ)లో పీజీ చదివారు. పీజీ పూర్తయిన తర్వాత స్వామినాథన్ యూపీఎస్సీ పరీక్ష రాసి ఐపీఎస్‌కు అర్హత సాధించారు. కానీ, ఆ అవకాశాన్ని వదులుకుని యునెస్కో ఫెలోషిప్‌తో నెదర్లాండ్స్‌లోని అగ్రికల్చరల్ యూనివర్సిటీలో చేరారు. అక్కడ బంగాళదుంప జన్యు పరిణామంపై అధ్యయనం చేశారు. అక్కడి నుంచి కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌లో చేరి పీహెచ్‌డి పూర్తిచేశారు. కొంతకాలం అక్కడ పనిచేసిన ఆయన.. 1954లో భారత్‌కు తిరిగొచ్చి ఐఏఆర్ఐలో శాస్త్రవేత్తగా రీసెర్చ్ కొనసాగించారు. 1972–79 మధ్య ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్‌గా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్, ఎడ్యుకేషన్ సెక్రటరీగా వ్యవహరించారు. 1979లో కేంద్ర ప్రభుత్వం ఆయన్ను వ్యవసాయ శాఖకు ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించింది.

**ఆ ఆకలి చావులను చూసి..**

స్వామినాథన్ 1925 ఆగస్టు 7న అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీలోని కుంభకోణంలో జన్మించారు. ఆయన తండ్రి ఎంకే సాంబశివన్ సర్జన్. మెట్రిక్యులేషన్ పూర్తయిన తర్వాత స్వామినాథన్ కూడా తండ్రి బాటలోనే మెడికల్ స్కూల్లో చేరారు. కానీ, 1943లో బెంగాల్ కరవును కళ్లారా చూసిన ఆయన చలించిపోయారు. దేశాన్ని ఆకలి నుంచి కాపాడాలన్న లక్ష్యంతో వైద్య రంగం నుంచి తన మనసు మార్చుకుని వ్యవసాయ పరిశోధనల వైపు అడుగువేశారు. త్రివేండ్రంలోని మహారాజా కాలేజీలో జువాలజీ నుంచి యూజీ డిగ్రీ పట్టా పొందిన ఆయన.. ఆ తర్వాత మద్రాసు అగ్రికల్చరల్ కాలేజీలో చేరారు. అగ్రికల్చరల్ సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. ఆ తర్వాత ఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐఏఆర్ఐ)లో పీజీ చదివారు. పీజీ పూర్తయిన తర్వాత స్వామినాథన్ యూపీఎస్సీ పరీక్ష రాసి ఐపీఎస్‌కు అర్హత సాధించారు. కానీ, ఆ అవకాశాన్ని వదులుకుని యునెస్కో ఫెలోషిప్‌తో నెదర్లాండ్స్‌లోని అగ్రికల్చరల్ యూనివర్సిటీలో చేరారు. అక్కడ బంగాళదుంప జన్యు పరిణామంపై అధ్యయనం చేశారు. అక్కడి నుంచి కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌లో చేరి పీహెచ్‌డి పూర్తిచేశారు. కొంతకాలం అక్కడ పనిచేసిన ఆయన.. 1954లో భారత్‌కు తిరిగొచ్చి ఐఏఆర్ఐలో శాస్త్రవేత్తగా రీసెర్చ్ కొనసాగించారు. 1972–79 మధ్య ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్‌గా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్, ఎడ్యుకేషన్ సెక్రటరీగా వ్యవహరించారు. 1979లో కేంద్ర ప్రభుత్వం ఆయన్ను వ్యవసాయ శాఖకు ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించింది.

### భారత్‌లో హరిత విప్లవానికి నాంది పలికి..

భూములకు నీటిపారుదల సౌకర్యాన్ని కల్పించి, యాంత్రీకరణను ప్రవేశపెట్టి, రసాయనిక ఎరువులను, క్రిమిసంహారక మందులను వాడి, సంకర జాతి వంగడాలతో స్వల్పకాలంలో అధిక దిగుబడిని సాధించే విధానాలు అనుసరించడం మొదలుపెట్టడాన్ని హరిత విప్లవం (గ్రీన్ రెవెల్యూషన్) అంటారు. ఇది తొలిసారి మెక్సికోలో 1945లో ప్రారంభమైంది. పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి మెక్సికో ప్రభుత్వం వివిధ రకాలైన గోధుమ వంగడాలను అభివృద్ధి చేసింది. మెక్సికోలో నార్మన్ బోర్లాగ్ నేతృత్వంలో సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ ఈ విప్లవాన్ని ఇతర దేశాలను విస్తరించడానికి నిర్ణయించింది.

అదే సమయంలో 1960ల్లో భారత్ తీవ్ర కరవు పరిస్థితులు ఎదుర్కొంది. ఆ సమయంలో కేంద్ర వ్యవసాయ శాఖకు సలహాదారుగా ఉన్న ఎంఎస్ స్వామినాథన్.. మెక్సికో హరిత విప్లవ పితామహుడు నార్మన్ బోర్లాగ్‌ను దేశానికి ఆహ్వానించారు. ప్రభుత్వ పరంగా ఇబ్బందులున్నప్పటికీ.. మెక్సికో ప్రయోగశాల నుంచి గోధుమను దిగుమతి చేసుకుని ప్రయోగాత్మకంగా పంజాబ్‌లో పండించారు. అవి మంచి దిగుబడి రావడంతో భారత్‌లో హరిత విప్లవానికి నాంది పలికినట్లయింది. దీంతో స్వామినాథన్‌ను భారత హరిత విప్లవ పితామహుడిగా అభివర్ణిస్తారు.

### పద్మవిభూషణ్‌తో సత్కారం..

దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిని గణనీయంగా పెంచడంలో స్వామినాథన్ విశేష కృషి చేశారు. అధిక దిగుబడినిచ్చే వరి, గోధుమ వంగడాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. ఆయన సేవలకు గుర్తింపుగా అనేక అవార్డులు వరించాయి. 1971లో రామన్ మెగసెసే అవార్డు అందుకున్నారు. 1999లో ఇందిరాగాంధీ శాంతి బహుమతి, 1987లో వరల్ ఫుడ్ ప్రైజ్ అందుకున్నారు. ఆయన సేవలకుగానూ కేంద్ర ప్రభుత్వం 1967లో పద్మశ్రీ, 1972లో పద్మభూషణ్, 1989లో పద్మవిభూషణ్ పురస్కారంతో సత్కరించింది. 2007 నుంచి 2013 మధ్య పార్లమెంట్‌కు నామినేట్ ఎంపీగా సేవలందించారు. 1988లో ఎంఎస్ స్వామినాథన్ లాభాపేక్ష లేని రీసెర్చ్ ఫౌండేషన్‌ను స్థాపించారు.

### డబ్ల్యూహెచ్‌ఓలో స్వామినాథన్ కుమార్తె..

స్వామినాథన్‌కు ముగ్గురు కుమార్తెలు. వీరిలో ఒకరైన సౌమ్య స్వామినాథన్ ప్రపంచ ఆరోగ్య సంస్థలో 2019 నుంచి 2022 వరకు చీఫ్ సైంటిస్ట్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా వైరస్ వ్యాప్తి కట్టడి కోసం ఆమె ఎంతో కృషి చేశారు.



## అధికార లాంఛనాలతో ఎంఎస్ స్వామినాథన్ అంత్యక్రియలు: స్టాలిన్



చెన్నై, సెప్టెంబర్ 28 : భారత హరితవిప్లవ పితామహుడు, ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ (98) అంత్యక్రియలను ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహించనున్నట్టు తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ప్రకటించారు. సుస్థిరమైన ఆహార భద్రత కోసం స్వామినాథన్ విశేష కృషి చేశారని.. దాదాపు 75 ఏళ్లుగా ఆకలి నిర్మూలన, ఆహార భద్రత అనే లక్ష్యాల కోసం అహర్నిశలు పనిచేసి వ్యవసాయరంగానికి ఓ ఐకాన్‌గా నిలిచారని కొనియాడారు. వ్యవసాయ, పర్యావరణ రంగంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శాస్త్రవేత్తగా ఎనలేని సేవలందించిన ఆయన్ను గౌరవిస్తూ పోలీసు లాంఛనాలతో అంతిమ నివాళులర్పించనున్నట్టు తెలిపారు. మరోవైపు, స్వామినాథన్ అంత్యక్రియలను సెప్టెంబర్ 30న నిర్వహించనున్నట్టు ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి వెల్లడించారు. ఎంఎస్ స్వామినాథన్ వృద్ధాప్య సంబంధిత సమస్యలతో చెన్నైలోని తన నివాసంలో గురువారం ఉదయం 11.20గంటలకు తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే.

## ఆకలి తీర్చిన మహనీయుడా.. ఈ దేశం మిమ్మల్ని ఎప్పటికీ మరిచిపోదు!

భారత హరితవిప్లవ పితామహుడు, ప్రపంచ ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్(98) మృతి పట్ల యావత్ దేశం తీవ్ర విచారం వ్యక్తం చేస్తోంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీతో పాటు అధికార, విపక్ష నేతలతో పాటు పలువురు దేశానికి ఆయన చేసిన విశేష సేవలను స్మరించుకొంటున్నారు. దేశ వ్యవసాయ రంగం పెద్ద దిక్కును కోల్పోయిందంటూ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపాలు తెలుపుతూ ఎక్స్ (ట్విటర్)లో సందేశాలు వెల్లువెత్తుతున్నాయి.

### అంతులేని ఆవేదనకు గురిచేసింది.. రాష్ట్రపతి

అంతర్జాతీయ స్థాయిలో ప్రఖ్యాతిగాంచిన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ మరణంతో అంతులేని విషాదానికి గురయ్యానని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ఆహార భద్రత కోసం విశేష కృషిచేసిన దార్శనికుడు అని కొనియాడారు. ఆహార ధాన్యాలలో మన దేశానికి స్వావలంబనను చేకూర్చిన హరిత విప్లవ పితామహుడిగా పేరు గడించారని గుర్తు చేసుకున్నారు. ఇండియన్ అగ్రికల్చరల్ సైన్స్ వారసత్వాన్ని వదలి వెళ్లారని.. ఇది మానవాళికి సురక్షితమైన, ఆకలిలేని భవిష్యత్తు వైపు ప్రపంచాన్ని నడిపించేందుకు మార్గదర్శక కాంతి పుంజంగా ఉపయోగపడుతుందని రాష్ట్రపతి పేర్కొన్నారు.

### సంక్లిష్ట సమయంలో అద్భుతం చేశారు.. మోడీ

డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ మరణం తీవ్ర బాధాకరమని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మన దేశ చరిత్రలో చాలా సంక్లిష్టమైన సమయంలో వ్యవసాయ రంగంలో ఆయన చేసిన అద్భుతమైన కృషి కోట్లాదిమంది ప్రజల జీవితాలను మార్చేసిందని గుర్తు చేశారు. తద్వారా దేశ ఆహారభద్రతకు భరోసా కల్పించారన్నారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక కృషితో పాటు ఆవిష్కరణలకు ఆయనను ఓ పవర్ హౌస్‌గా పేర్కొన్నారు. పరిశోధనలు, మార్గనిర్దేశంలో ఆయనకు ఉన్న తిరుగులేని నిబద్ధత అసంఖ్యాక శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలపై చెరగని ముద్ర వేసిందన్నారు. డాక్టర్ స్వామినాథన్‌తో సంభాషణలను తాను ఎల్లప్పుడూ మనసులోనే ఉంచుకుంటానని తెలిపారు. స్వామినాథన్ జీవితం, ఆయన చేసిన కృషి తరతరాలకు స్ఫూర్తిదాయమని కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు అభిమానులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### ఎప్పటికీ గుర్తుండిపోతారు: రాహుల్

ఎంఎస్ స్వామినాథన్ మరణం పట్ల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విచారం వ్యక్తంచేశారు. మన దేశ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చేందుకు స్వామినాథన్ నిబద్ధత, ఆయన చేసిన కృషి ఈరోజు మనల్ని ఆహార ధాన్యాల మిగులు దేశంగా మార్చిందని కొనియాడారు. హరిత విప్లవ పితామహుడిగా ఆయన వారసత్వం ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. ఈ కష్ట సమయంలో ఆయనను అభిమానించే వారందరికీ తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్టు పేర్కొన్నారు.

### వ్యవసాయ రంగం పెద్ద దిక్కును కోల్పోయింది..: కేసీఆర్

ఎంఎస్ స్వామినాథన్ మరణంతో దేశ వ్యవసాయరంగం పెద్దదిక్కును కోల్పోయిందని తెలంగాణ సీఎం కేసీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఆహారాభివృద్ధిలో మనం స్వయం సమృద్ధి సాధించడానికి ఆయన కృషే కారణమన్నారు. దేశ వ్యవసాయ రంగంలో ఆయన చేసిన పరిశోధనలు, సిఫారసులు విప్లవాత్మక మార్పులకు నాందిపలికాయని సీఎం గుర్తు చేసుకున్నారు. ప్రతి రైతు హృదయంలో స్థిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన తర్వాత స్వామినాథన్ ఇక్కడికి రావడం, ఆయనతో జరిగిన సమావేశాన్ని ఎప్పటికీ మరిచిపోలేనన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధుల సమావేశంలో వ్యవసాయాభివృద్ధిని తెలుసుకొని ఎంతో ఆనందపడ్డారని.. వీలు చూసుకొని తెలంగాణ పర్యటనకు వస్తానని మాట ఇచ్చిన స్వామినాథన్.. తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడం బాధగా ఉందన్నారు.

### గ్రామీణ ఆర్థిక వ్యవస్థను సుసంపన్నం చేశారు: జగన్

వ్యవసాయ రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చి గ్రామీణ ప్రాంతాల రూపురేఖలను సమూలంగా మార్చిన గొప్ప వ్యక్తి స్వామినాథన్ అని ఏపీ సీఎం జగన్ అన్నారు. ఆయన చేసిన కృషి మర్చిపోలేనిదని.. వ్యవసాయ రంగం, దేశాన్ని ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించేలా చేశారన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను సుసంపన్నం చేన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.

### రైతు లోకానికి తీరని లోటు: నారా లోకేశ్

ఎంఎస్ స్వామినాథన్ మృతి బాధాకరమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. వ్యవసాయ రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఆ మహనీయుడి మరణం యావత్ రైతు లోకానికి తీరని లోటు అన్నారు. నిరంతరం రైతాంగ సంక్షేమం కోసమే పరితపించారంటూ కొనియాడారు.

### వ్యవసాయ రంగానికి తీరని లోటు: పవన్

దేశంలో హరితవిప్లవానికి ఆద్యులైన ఎంఎస్ స్వామినాథన్ మరణవార్త తెలిసి బాధపడ్డానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. పెరుగుతున్న దేశ జనాభా అవసరాలకు సరిపడా ఆహార ధాన్యాలను సమకూర్చేందుకు అవసరమైన వంగడాలను తీసుకురావడంలో ఆయన చేసిన కృషిని దేశ రైతాంగం, వ్యవసాయ రంగ నిపుణులు ఎప్పటికీ మరిచిపోరన్నారు. ఆయన పేరిట ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ద్వారా అనేక పరిశోధనలు చేయడం ద్వారా దేశ అభ్యున్నతి కోసం ఎంతో కృషిచేస్తున్నారని కొనియాడారు. ఆయన మరణం దేశ వ్యవసాయ రంగానికి తీరని లోటన్నారు.

### రైతులకు ఎంఎస్‌పి సిఫారసు చేసింది ఆయనే.. సీపీఎం

ఎంఎస్ స్వామినాథన్ మృతిపట్ల సీపీఎం పొలిట్‌బ్యూరో తీవ్ర విచారం వ్యక్తం చేసింది. దేశానికి ఆయన చేసిన అపార సేవలను కొనియాడింది. 1960లలో అధిక దిగుబడినిచ్చే గోధుమలు, వరి రకాలను అభివృద్ధి చేయడంతో పాటు వాటిని ప్రచారం చేయడంలో ఆయన కృషిని గుర్తింపుగా వరల్ ఫుడ్‌ప్రైజ్‌ను అందుకొన్న తొలి వ్యక్తి ఆయనేనని గుర్తు చేసింది. 1988లో స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ను ఏర్పాటు చేశారని పేర్కొంది. రైతుల జాతీయ కమిషన్‌కు ఛైర్మన్‌గా ఉన్న సమయంలో రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర అందించాలని సిఫారసు చేశారని.. ఉత్పత్తి వ్యయంపై 50శాతం ధర నిర్ణయించాలని సూచించారని గుర్తు చేసింది. రైతుల పోరాటాల్లో ఈ అంశం ఇప్పటికే ఓ ప్రధాన డిమాండ్గానే ఉందన్న అంశాన్ని గుర్తు చేసింది. ఆ మహనీయుడి కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢసానుభూతి తెలుపుతూ ప్రకటన విడుదల చేసింది.

# డిఫెండింగ్ ఛాంపియన్‌ను ఓడించిన హాకీ టీం..



ఆసియా క్రీడల్లో భారత పురుషుల హాకీ టీం మరో ఘనవిజయం సాధించింది. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలో దిగిన జపా సూపర్ విక్టరీ సాధించింది. పూల్-ఏలో భాగంగా ఈ రెండు టీమ్స్ తలపడ్డాయి. ఈ మ్యాచులో జపాన్ను 4–2 తేడాతో భారత పురుషుల హాకీ టీం చిత్తుచేసింది. 2018 ఆసియా గేమ్స్లో జపాన్ హాకీ టీం గోల్ మెడల్ సాధించి, ఈసారి డిఫెండింగ్ ఛాంపియన్గా బరిలో దిగిన సంగతి తెలిసిందే. భారత టీంలో అభిషేక్ రెండు గోల్స్ చేయగా.. మన్దీప్ సింగ్, అమిత్ రోహిదాస్ చెరో గోల్ చేశారు. జపాన్ టీంలో గెంకి మిటానీ, ర్యోసేయ్ కాటో చెరో గోల్ చేశారు. మిగతా ప్లేయర్లకు గోల్స్ చేసే అవకాశం కూడా ఇవ్వని భారత్ ఈ మ్యాచులో ఘన విజయం సాధించింది. దీంతో భారత టీం కాన్ఫిడెన్స్ రెండితలు అవుతుంతని నిపుణులు అంటున్నారు. ఇక భారత పురుషుల ఫుట్బాల్ జట్టుకు ఈ ఆసియా క్రీడల్లో చేదు ఫలితం ఎదురైంది. రౌండ్ ఆఫ్ 16లో భాగంగా ప్రపంచ ర్యాంకింగ్స్లో 57వ స్థానంలో ఉన్న సౌదీ అరేబియాతో భారత్ తలపడింది.

## ఓడిపోయిన ఫుట్‌బాల్ టీం!

ఈ జాబితాలో భారత్ 102వ స్థానంలో ఉంది. ఈ మ్యాచులో రెండు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. దీంతో తొలి హాఫ్లో ఎవరూ గోల్స్ చేయలేకపోయారు. అయితే సెకండ్ హాఫ్లో సౌదీ టీం మరింత దూకుడుగా ఆడింది. కేవలం ఆరు నిమిషాల తేడాతో రెండు గోల్స్ చేసింది. దీంతో వెనుకబడ్డ భారత జట్టు పుంజుకునేందుకు ప్రయత్నించింది. కానీ ఫలితం లేకపోయింది. దీంతో 0–2 తేడాతో ఓడిన భారత జట్టు ఆసియా క్రీడల నుంచి తప్పుకుంది. ఇక మిగతా క్రీడల విషయానికొస్తే.. కామన్వెల్త్ క్రీడల్లో మెడల్ సాధించిన భారత బాక్సర్ జాస్మీన్ లంబోరియా ఈ పోటీల్లో ముందంజ వేసింది. తొలిసారి ఆసియా క్రీడల్లో ఆడుతున్న ఆమె 60 కేజీల విభాగం క్వార్టర్ ఫైనల్లో సౌదీ ప్లేయర్ను ఓడించింది. మరొక్క విజయం సాధిస్తే జాస్మీన్కు మెడల్ ఖాయం అవుతుంది. పురుషుల డబుల్స్ విభాగంలో భారత టెన్నిస్ ప్లేయర్లు రామ్కుమార్ రామనాథన్, సాకేత్ మైనేనీ అద్భుతంగా సత్తా చాటారు. సెమీఫైనల్లో కొరియా జోడీని 6–1, 6–7 (6), 10–0 తేడాతో ఓడించిన వీళ్లు ఫైనల్ చేరుకున్నారు. అలాగే తాము ఆడిన ఐదు మ్యాచుల్లో నాలుగు క్లీన్స్వీప్లు నమోదు చేసిన భారత పురుషుల స్క్వాష్ బృందం కూడా సెమీస్ చేరుకుంది. దీంతో ఈ టీంకు కనీసం కాంస్య పతకం ఖరారైంది. అలాగే టెన్నిస్ మిక్స్డ్ డబుల్స్ విభాగంలో రోహన్ బోపన్న, రుతుజా భోసాలే జోడీ కూడా సెమీస్లో అడుగు పెట్టింది. క్వార్టర్ ఫైనల్లో కజకస్తాన్ జోడీపై 7–5, 6–3 తేడాతో విజయం సాధించిన ఈ జంట సెమీస్ చేరింది. దీంతో ఈ జోడీకి కూడా కనీసం కాంస్యం ఖాయమైంది. పురుషుల 51 కేజీల బాక్సింగ్లో భారత బాక్సర్ దీపక్ బోరియా ఓటమిపాలయ్యాడు. రౌండ్ ఆఫ్ 16లో జపాన్ ప్లేయర్ చేతిలో ఓడిపోయి ఇంటి దారి పట్టాడు.

# రోహిత్‌కు పెద్ద కష్టమే వచ్చిందిగా..



### ప్రాక్టీస్ టైంలో మొబైల్ కొట్టేశారు!

ఆస్ట్రేలియాతో ఆడిన మూడో వన్డేలో భారత జట్టు ఓడిన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్కు ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు పెద్ద కష్టమే వచ్చిందట. రాజ్కోట్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందు రోహిత్ శర్మ పర్సనల్ ఐఫోన్ పోయిందట. దీన్ని ఎవరో దొంగిలించి ఉంటారని అనుకుంటున్నారు. అయితే తన వస్తువులు మర్చిపోయే అలవాటున్న రోహిత్.. మొబైల్ను కూడా మర్చిపోయాడేమో అని మరికొందరు అంటున్నారు. సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్కు ముందు నెట్స్లో రోహిత్ ప్రాక్టీస్ చేశాడు. ఆ సమయంలోనే రోహిత్ మొబైల్ పోయిందట. ఈ వార్త నెట్టింట తెగ వైరల్ అయింది. ఈ విషయాన్ని అంత సీరియస్గా తీసుకోని రోహిత్.. ఆసీస్పై తనదైన స్టైల్లో బ్యాటింగ్ చేసి ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ సిరీసులో తొలి రెండు మ్యాచులకు దూరంగా ఉన్న రోహిత్.. మూడో వన్డేల టీంతో కలిశాడు. మైదానంలో దిగినప్పటి నుంచి చాలా కంఫర్టా కనిపించిన అతను.. బ్యాటింగ్కు అనుకూలిస్తున్న పిచ్ చెలరేగాడు. ఈ మ్యాచులో భారత్ ఓడినా కూడా రోహిత్ బ్యాటింగ్ మాత్రం ఫ్యాన్స్కు తెగ నచ్చింది. సరిగ్గా వరల్ కప్ ముందు రోహిత్ బ్యాటింగ్ పీక్స్ చేరుతోందని వాళ్లు హ్యాపీ ఫీలవుతున్నారు. కాగా, రోహిత్ మొబైల్ ఫోన్ పోయినట్లు ఫిర్యాదు చేశారని, అది ఎక్కడ ఉందో కనుక్కోవడానికి అధికారులు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారని సమచారం. కొన్ని రోజుల క్రితం ఆసియా కప్ ముగిసిన తర్వాత కొలంబో నుంచి భారత జట్టు ముంబై బయలుదేరింది. ఆ సమయంలో రోహిత్ తన పాస్పోర్టును హోటల్లో మర్చిపోయిన సంగతి తెలిసిందే. బస్సులో ఎక్కిన తర్వాత రోహిత్ ఈ విషయం గమనించాడు. దీంతో సపోర్ట్ స్టాఫ్ మెంబర్స్ వెంటనే హోటల్కు వెళ్లి రోహిత్ పాస్పోర్టును తీసుకొచ్చారు. దీనికి సంబంధించిన వీడియో కూడా బాగా వైరల్ అయింది.

# ఆసీస్ సిరీసుతో బయటపడ్డా సమస్యలు..



### ఇవి తీరకపోతే కప్పు కష్టమే!

ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీసును భారత్ 2–1 తేడాతో కైవసం చేసుకుంది. అయితే ఈ సిరీస్ నెగ్గిన ఆనందం మాత్రం ఫ్యాన్స్లో కనిపించడం లేదు. ఎందుకంటే ఈ మూడు వన్డేల వల్ల టీమిండియాలో ఉన్న కొన్ని లోపాలు చాలా స్పష్టంగా బయటపడ్డాయి. వరల్ కప్లో ప్రత్యర్థి జట్లు కచ్చితంగా వీటిని యూజ్ చేసుకొని టీమిండియాను ఇబ్బంది పెట్టడం ఖాయం.

జడ్డూ బ్యాటింగ్ : టీమిండియాకీ ఆల్రౌండర్ రవీంద్ర జడేజా. వరల్ కప్లో అన్ని మ్యాచుల్లో జడ్డూ ఆడటం గ్యారంటీ అని చెప్పాలి. కానీ అతను బ్యాటింగ్లో దారుణంగా విఫలం అవుతున్నాడు. ఫుల్ టైం బౌలర్గా రాణిస్తున్న జడ్డూ.. బ్యాటింగ్లో ఏమాత్రం ప్రభావం చూపడం లేదు. వరల్ కప్ ముందు జరిగిన ఆసీస్ సిరీసులో కూడా బ్యాటుతో విఫలమయ్యాడు.

2011 వరల్ కప్ క్వార్టర్స్, సెమీఫైనల్లో సురేష్ రైనా ఏడో స్థానంలో కీలక ఇన్నింగ్సులు ఆడాడు. ఆ పాత్ర పోషించాల్సిన జడ్డూ మూడో వన్డేలో ఓవర్కు 12 పైగా పరుగులు చేయాల్సిన స్థితిలో చాలా కష్టపడి 36 బంతుల్లో 35 పరుగులే చేశాడు. ఈ ఏడాది వన్డేల్లో 27 సగటుతో బ్యాటింగ్ చేసిన అతను 2021 నుంచి ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేదు.

బ్యాటింగ్ ఆల్రౌండర్లు:వరల్ కప్ ఆడే టీమ్స్ అన్నింట్లో అవసరమైతే బౌలింగ్ చేయగలిగే బ్యాటర్ లేని టీం భారత్ అనే చెప్పాలి. ప్రతి జట్టులో ఇలాంటి పార్ట్ టైం బౌలర్లు ఎవరో ఒకరు ఉన్నారు. ఆసీస్ వంటి జట్లలో ఇద్దరు, ముగ్గురు ఉన్నారు. హార్దిక్ పాండ్యా ఉండటం వల్ల టీంకు ఈ అవసరం రాకపోవచ్చు. కానీ ఒకవేళ పాండ్యా కనుక ఏదైనా మ్యాచ్ ఆడకుంటే ఇది చాలా పెద్ద సమస్య అవుతుంది.

ఆసీస్తో జరిగిన మూడో వన్డేలో ఈ సమస్య కొట్టొచ్చినట్లు కనిపించింది. పాండ్యా కనుక టీంలో లేకపోతే.. ఇటీవల బౌలింగ్ చేసిన అనుభవం ఉన్న బ్యాటర్ ఈ టీంలో ఎవరూ ఉండరు. భారత్లో పిచ్లు బౌలర్లకు పెద్దగా సహకరించవు. ఇలాంటి పిచ్లపై అదనంగా బౌలర్లు ఉండటం ఏ జట్టుకైనా కలిసొచ్చే అంశమే. ప్రధాన బౌలర్లలో ఎవరైనా విఫలమైతే.. ఇది టీమిండియాకు కచ్చితంగా పెద్ద సమస్యగా మారుతుంది.

శార్దూల్ వేస్ట్: ఆసియా కప్ నుంచి కూడా వరల్ కప్లో మూడో పేసర్గా శార్దూల్ ఠాకూర్ను తీసుకుంటున్నారు. జట్టులో బ్యాటింగ్ డెప్త్ పెంచడం కోసమే ఈ నిర్ణయం తీసుకుంటున్నారు. కానీ అతనికి తన బ్యాటింగ్ సత్తా చూపించే అవకాశం పెద్దగా రాలేదు. ఇక బంతితో శార్దూల్ దారుణంగా తేలిపోయాడు. ముఖ్యంగా ఆసీస్ సిరీసులో విఫలమయ్యాడు.

అసలు శార్దూల్ను వరల్ కప్ టీంలోకి తీసుకున్నప్పటి నుంచే పెద్ద గొడవ జరుగుతోంది. అతనికి అంత సీన్ లేదని.. అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్ రెంటిలో పెద్దగా ప్రభావం చూపించలేడని చాలా మంది అన్నారు. ఆసీస్తో ఆడిన తొలి రెండు మ్యాచుల్లో శార్దూల్ బౌలింగ్ తేలిపోయింది.

ధారాళంగా పరుగులు ఇవ్వడంతోపాటు వికెట్లు తీయలేక తెల్లమొఖం వేశాడీ స్టార్ ప్లేయర్. వన్డేల్లో కేవలం 17 సగటుతో బ్యాటింగ్ చేస్తున్న శార్దూల్.. బౌలింగ్లో కట్టుదిట్టంగా తన కోటా కూడా పూర్తి చేయలేకపోతున్నాడు. ఇంత చెత్త ఫామ్లో ఉన్న ప్లేయర్ను వరల్ కప్లో ఆడించడం టీమిండియాకు పెద్ద రిస్కే అని చెప్పాలి.

బ్యాటింగ్ ఇష్యూ: వరల్ కప్లో బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న జట్లలో టీమిండియా ఒకటి. కానీ వీరికి అతి పెద్ద సమస్య.. పార్ట్ టైం ఆఫ్స్పిన్నర్లు. ఆసీస్తో మూడో వన్డేలో మ్యాక్స్వెల్ బౌలింగ్లో భారత్ ఏకంగా 4 వికెట్లు కోల్పోవడం చూసి అంతా షాకయ్యారు. కానీ ఇదేం కొత్త కాదు. ఆసియా కప్లో చరిత్ అశలంక, మెహదీ హసన్ కూడా భారత్ను ఇలాగే దెబ్బ తీశారు.

రోడ్ వంటి రాజ్కోట్ పిచ్ కూడా మ్యాక్స్వెల్ బౌలింగ్ను టీమిండియా ఎదుర్కోలేకపోవడం చూసిన ఫ్యాన్స్ టెన్షన్ పడిపోతున్నారు. ఈ సమస్యను వరల్ కప్లో మిగతా జట్లు కచ్చితంగా నోటీస్ చేసి ఉంటాయి. దీన్ని కచ్చితంగా వాళ్లు భారత్కు వ్యతిరేకంగా ఉపయోగించుకుంటారు.




# ఆ హీరో పెదవులు తాకగానే..!

### నోటిని వందసార్లు కడుక్కుంటే బాగుండనిపించింది..!

రవీనా టాండన్ పరిచయం అక్కర్లేని పేరు. టాలీవుడ్, బాలీవుడ్‌తో పాటు పలు భాషా చిత్రాల్లోనూ నటించి గుర్తింపు తెచ్చుకున్నది. అయితే, ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రవీనా టాండన్ గతంలో సినిమా షూటింగ్ సమయంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని గుర్తు చేసుకున్నది. సినిమాల్లో లిప్‌లాక్ సీన్లు సాధారణమే. బాలీవుడ్ సినిమాల గురించి చెప్పనక్కర్లేదు. అయితే, రవీనా టాండన్ తనకు తానుగా నిబంధన పెట్టుకొని ముద్దు సన్నివేశాలకు దూరంగా ఉన్నది. అయితే, సినిమాల్లోకి వచ్చిన తొలినాళ్లలో కాంటాక్ట్ లాంటివి ఏమీ లేవని, అయినా తాను ఎప్పుడూ ముద్దు సీన్స్‌లో నటించలేదని రవీనా పేర్కొంది. ఆ సీన్స్ తనకు అసౌకర్యంగా ఉంటాయని చెప్పింది. ఇండస్ట్రీలోకి వచ్చిన తొలినాళ్లలో జరిగిన ఓ సంఘటన ఇప్పటికీ గుర్తుందని.. ఓ సన్నివేశంలో సహనటుడి పెదవులు పొరపాటున తన పెదవులకు తగిలాయని తెలిపింది. ఆ నటుడు కావాలని చేయలేదని.. అనుకోకుండానే జరిగిందని తెలిపింది. ఈ ఘటన తనకు అసౌకర్యంగా అనిపించిందని. వెంటనే రూమ్‌లోకి వెళ్లనని.. ఆ తర్వాత వికారంగా అనిపించి.. వాంతి అయ్యిందని.. నోటిని వందసార్లు కడుక్కుంటే బాగుండనిపించింది అంటూ తెలిపింది. అయితే, ఏ సినిమా షూటింగ్‌లో జరిగింది.. ఆ హీరో ఎవరూ అన్నది మాత్రం రవీనా చెప్పలేదు. ఆ తర్వాత హీరోకు సారీ చెప్పినట్లు రవీనా వివరించింది.

మనం సినిమా manamcinema

# పూరి జగన్నాథ్ బర్త్ డే పోస్టర్ రిలీజ్!




లైగర్ చిత్రంతో డిజాస్టర్‌ను చవి చూసిన తర్వాత, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాద్ ఇప్పుడు యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనితో మళ్ళీ జత కట్టాడు. ఇస్మార్ట్ శంకర్ తో సూపర్ హిట్‌ను అందుకున్న ఈ కాంబినేషన్, ఇప్పుడు డబుల్ ఎనర్జీ తో డబుల్ ఇస్మార్ట్ శంకర్ ను తెరకెక్కిస్తున్నారు. నేడు పూరి జగన్నాథ్ పుట్టిన రోజు సందర్భంగా మేకర్స్ బర్త్ డే విషెస్ తెలుపుతూ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేసారు. ఈ చిత్రంలో సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. సంజయ్ దత్, హీరో రామ్‌లతో డైరక్టర్ పూరి జగన్నాద్ డబుల్ బ్యారెల్ గన్‌తో ఫోజులిచ్చిన ఫోటోను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది. పూరి జగన్నాథ్, ఛార్మికౌర్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ను వచ్చే ఏడాది మార్చ్ 8వ తేదీన వరల్ వైడ్‌గా థియేటర్లలో రిలీజ్ చేయనున్నారు. ఈ చిత్రం తెలుగుతో పాటుగా, భారతీయ ప్రధాన బాషల్లో కూడా రిలీజ్ కానుంది.

# అల్ట్రా స్టైలిష్ లుక్‌లో అదరగొట్టిన ‘అల్లు అర్జున్’



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తాజాగా పుష్ప 2 (ది రూల్) మూవీలో హీరోగా నటిస్తున్న విషయం తెలిసిందే. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీని సుకుమార్ గ్రాండ్ లెవెల్లో తెరకెక్కిస్తుండగా దీనిని పాన్ ఇండియన్ రేంజ్‌లో మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై వై.రవిశంకర్, నవీన్ ఎర్నేని నిర్మిస్తున్నారు. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న పుష్ప 2 వచ్చే ఏడాది ఆగష్టు 15న గ్రాండ్‌గా ఆడియన్స్ ముందుకి రానుంది. ఇక తరచు తన సోషల్ మీడియా ప్రొఫైల్స్ ద్వారా ఫ్యాన్స్‌తో తన పర్సనల్ లైఫ్‌తో పాటు సినీ కెరీర్ గురించి పలు విషయాలు షేర్ చేసుకుంటూ ఉంటారు అల్లు అర్జున్. ఇక ప్రస్తుతం లండన్‌లో ఉన్న అల్లు అర్జున్, అక్కడ స్టైలిష్ సూట్‌లో దిగిన పిక్స్‌ని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసారు. కాగా ఆ పిక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.